99 మందికి పీహెచ్‌డీ అవార్డులు

స్నాతకోత్సవ వేడుకల్లో భాగంగా 99 మంది రీసెర్చ్ స్కాలర్స్‌కు పీహెచ్‌డీ అవార్డులు, 35 మందికి బంగారు పతకాలు, ఐదుగురికి ఎండోమెంట్ అవార్డులను గవర్నర్, వీసీ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, వర్సిటీ రిజిస్ట్రార్ రవీంద్రనాథ్, ఆదిత్య ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, ఏపీపీఎస్సీ మాజీ ఛైర్మన్ పి.ఉదయ్‌భాస్కర్, మాజీ వీసీ జీవీఆర్ ప్రసాదరాజు, కేవీఎస్‌జీ మురళీకృష్ణ, శ్రీనివాస్‌కుమార్, ఈసీ సభ్యులు బీవీవీ సత్యనారాయణ, అమీనాబి, హరిత, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

వి ద్యా.. జయం



అదిరే..అదిరే: స్నాతకోత్సవంలో విద్యార్థిని సాంస్కృతిక ప్రదర్శన



స్నాతకోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్





గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో జేఎన్‌టీయూకే వీసీ తదితరులు

నువ్వే సాధించావ్ తల్లి..



జేఎన్‌టీయూకే విద్యార్థులకు పట్టాభిషేకం

గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న కోట సుబ్రహ్మణ్యం

- విద్యతో దేన్నయినా సాధించవచ్చు
- క్వాంటమ్ మిషన్‌తో ఉపాధి
- గవర్నర్, వర్సిటీ కులపతి అబ్దుల్ నజీర్
- జేఎన్‌టీయూకే 11వ స్నాతకోత్సవం

6

జేఎన్టీయూకే, జూలై4(ఆంధ్రజ్యోతి): యువత ధైర్యంగా, విభిన్నంగా ఆలోచిస్తూ సమస్యలను ఎదుర్కొని విజయం సాధించాలని రాష్ట్ర గవర్నర్, వర్సిటీ కులపతి ఎస్.అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది.వర్సిటీలోని అలూమ్నీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి గవర్నర్ అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహించి అధ్యక్షోపన్యాసం చేశారు. విద్య అనేది ప్రతి ఒక్కరికీ అవసరమైందని, విద్యతో ప్రపంచంలో దేన్నయినా సాధించవచ్చన్నారు. రాష్ట్రంలో ఏర్పాటవుతున్న క్వాంటమ్ మిషన్ వల్ల 2026 నాటికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయాలు క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీ, ఏఐ, ఐవోటీ, రోబోటిక్స్, నానోటెక్నాలజీ, తాత్విక ఆలోచనలతో సాంకేతికతను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. స్వర్ణాంధ్రప్రదేశ్-2027 విజన్ ద్వారా మన రాష్ట్రం డిజిటల్ పరిపాలన, స్టార్టప్స్, తీరప్రాంతాల ఆధునికీకరణతో ప్రపంచాన్ని తలదన్నే మౌలిక సదుపాయాల కల్పనలో దూసుకువెళుతుందని చెప్పారు.ఇక్కడే చదువుకుని..అమెరికాలోని బోస్టన్ గ్రూప్ ఛైర్మన్‌గా ఉన్న కోట సుబ్రహ్మణ్యం (సుబు కోట)కు గవర్నర్ అబ్దుల్ నజీర్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. అనంతరం కోట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్టార్టప్స్ కోసం ఏర్పాటయ్యే ఇంక్యుబేషన్ సెల్స్ విశిష్టతను తెలిపారు. భారతదేశంలో ప్రతీ ఏడాది 25 లక్షల మంది గ్రాడ్యుయేట్లు, 3.5 లక్షల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారన్నారు. చైనాతో పోలిస్తే భారత్‌లో గ్రాడ్యుయేట్లు 1.5 రెట్లు ఎక్కువని, అమెరికాతో పోలిస్తే 2 రెట్లు ఎక్కువని తెలిపారు. భారతదేశంలో విద్యా నాణ్యత ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. సీఎస్‌ఈలో భారత్‌లో ప్రతి ఏడాది సుమారుగా 25 మంది మాత్రమే పీహెచ్‌డీలు అందుకుంటున్నారని, అమెరికాలో ఏడాదికి 800 మంది కంటే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. జేఎన్టీయూకే ఉపకులపతి సీఎస్ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ పరిశోధన కోసం నూతన కోణాలను అవలంబించాలని, సమాజశ్రేయస్సు కోసం పరిశోధనా ప్రాజెక్టులను చేపట్టాలని విద్యార్థులకు సూచించారు. పరిశ్రమ, విశ్వవిద్యాలయాలకు అనుసంధానంగా పాఠ్యాంశాలు, కోర్సు రూపకల్పనలతో పాటు పరిశ్రమల్లో పరిశోధనలను జాతీయ విద్యావిధానం ప్రోత్సహిస్తుందన్నారు. తర్వాత గవర్నర్ అబ్దుల్‌నజీర్‌ను వీసీ సత్కరించారు. వర్సిటీ రెక్టార్ కేవీ రమణ స్నాతకోత్సవానికి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, వర్సిటీ రిజిస్ట్రార్ రవీంద్రనాథ్, రాజ్ భవన్ అధికారులు, ఆదిత్య ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, ఏపీపీఎస్సీ మాజీ ఛైర్మన్ పి.ఉదయ్‌భాస్కర్, మాజీ వీసీ జీవీఆర్ ప్రసాదరాజు, కేవీఎస్‌జీ మురళీకృష్ణ, శ్రీనివాస్‌కుమార్, ఈసీ సభ్యులు బీవీవీ సత్యనారాయణ, అమీనాబి, హరిత, రత్నకుమారి, డైరెక్టర్లు గోపాలకృష్ణ, బీటీకృష్ణ, కృష్ణప్రసాద్, పద్మజారాణి, ప్రిన్సిపాల్ మోహన్‌రావు, శ్యామ్‌కుమార్, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆకాశమే హద్దు : జేఎన్‌టీయూకే స్నాతకోత్సవంలో భాగంగా పట్టాలు అందుకున్న అనంతరం విద్యార్థుల ఆనందం



కాకినాడ ఎస్పీ కార్యాలయంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు స్వాగతం పలుకుతున్న జేఎన్‌టీయూకే వీసీ సీఎస్ఆర్‌కే ప్రసాద్, కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి, రూరల్ ఎమ్మెల్యే నానాజీ, కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ భావన



గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు గౌరవ వందనం చేస్తున్న పోలీసులు

పక్కాగా.. స్కెచ్!



ఒక సర్వేయర్ గలీజు పని!

- వ్యాపారుల మధ్య తీవ్ర పోటీ
- మైనింగ్ స్కెచ్‌ల విక్రయం
- రూ.3 లక్షలు వసూలు
- అరకోటికిపైగా గుంజుడు
- లక్షల్లో ముట్టజెబితే స్కెచ్‌లు
- మిగిలినవారికి జెల్ల
- 53 దరఖాస్తులు
- ఒక్క రౌతులపూడికే 45

(కాకినాడ- ఆంధ్రజ్యోతి)

గనులశాఖలో చిన్న తరహా ఖనిజాలు దక్కించుకునేందుకు ఉమ్మడి జిల్లాలో నెలకొన్న భారీ పోటీ ఆ సర్వేయర్‌కు లక్షల్లో కాసుల వర్షం కురిపించింది. ఫస్ట్ కం ఫస్ట్ విధానంలో ముందుగా మైనింగ్‌కు దరఖాస్తు చేసుకున్నవారికే లీజు దక్కనుండడంతో సదరు ఉద్యోగి ఇదే అదనుగా స్కెచ్‌లకు బేరం పెట్టేశాడు. దరఖాస్తుకు తోడు మైనింగ్ స్కెచ్ పక్కాగా ఉంటేనే లీజు దక్కనుండడాన్ని అసరాగా చేసుకుని భారీగా పిండేశాడు. ఉచితంగా ఇవ్వాల్సిన మైనింగ్ స్కెచ్‌లకు హెక్టారుకు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేశాడు. ఇలా మూడు రోజుల వ్యవధిలో సదరు సర్వేయర్ అర కోటికిపైగానే జేబులో వేసేసుకున్నాడు.ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మైనింగ్ లీజులకు 53 దరఖాస్తులు రాగా 45 ఒక్క రౌతులపూడిలో క్వారీలకే వచ్చాయి. ఇందులో సదరు సర్వేయర్ తనకు భారీగా ముట్టజెప్పిన రెండు కంపెనీలకు 15 దరఖాస్తులు దఖలు చేయించడం విశేషం.

తొలుత వచ్చిన వారికే..

గత వైసీపీ హయాంలో కుదేలైన మైనింగ్ రంగానికి పునర్జీవం కల్పించేలా ఈ ఏప్రిల్‌లో రాష్ట్ర ప్రభుత్వం మినరల్ పాలసీ-2025 తెచ్చింది. ఖనిజ నిబంధనలు సవరిస్తూ కిందటి గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం మైనింగ్ లీజులకు ఎవరు ముందు దరఖాస్తు చేసుకుంటే వారికే గనులు కేటాయించేలా ప్రభుత్వం నిర్ణయించింది. ఫస్ట్ కం ఫస్ట్ అప్లికేషన్ విధానం అమల్లోకి తెచ్చింది.ఈ నేపథ్యంలో గత నెల 30 నుంచి ఈ నెల 12 తేదీల్లో అనేక మంది మైనింగ్ వ్యాపారులు క్వారీల్లో నల్లరాయికి పోటీ పడ్డారు. దీంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పోటీ తీవ్రంగా నెలకొంది. మైనింగ్ స్కెచ్ పక్కాగా ఉంటేనే లీజు మంజూరవు తుంది. గనులశాఖ ఈ స్కెచ్‌లను దరఖాస్తుదారులకు ఉచితంగా ఇవ్వాలి.ఎందు కంటే లీజుదారుడు దరఖాస్తు సమయంలోనే హెక్టారు మైనింగ్ తవ్వకానికి రూ.80 వేలు చొ ప్పున చెల్లిస్తాడు.రూ.5 వేలు సర్వే ఫీజు కట్టాలి.

రౌతులపూడికే డిమాండ్..

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 53 మైనింగ్ దరఖాస్తులు ఆన్‌లైన్‌లో రాగా ఇందులో 45 దరఖాస్తులు ఒక్క రౌతులపూడిలోని నల్లరాతి క్వారీలకే దాఖలయ్యాయి. మిగిలినవి పెద్దాపురం గ్రావెల్, జెడ్.అన్నవరం, వాలుతిమ్మాపురం ప్రాంతాలకు దాఖలయ్యాయి. రౌతులపూడిలోని వందల హెక్టార్లలో క్వారీలకు 45 దరఖాస్తులు పడ్డాయి.

పక్కాగా స్కెచ్‌వేసి కొట్టేశాడు..

ఉమ్మడి జిల్లాలో కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లోని గనుల శాఖ కార్యాలయాల్లో సర్వేయర్ల వద్ద మైనింగ్ స్కెచ్‌లు అందుబాటులో ఉంటాయి. లీజుదారులు వీటిని దక్కించు కునేందుకు ప్రయత్నించారు. అయితే ఖనిజ నిబంధనలు విడుదలవడానికి కొన్ని రోజుల ముందే తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం గనుల శాఖ సర్వేయర్ వీటిపై కన్నేశాడు. ఈయన పదిహేనేళ్ల నుంచీ ఇక్కడే పాతుకు పోయాడు. కాకినాడ సర్వేయరేమో జూనియర్. కాకినాడ కార్యాలయంలో ఉన్న స్కెచ్‌లన్నీ అవసరం పేరుతో సదరు రాజమహేంద్రవరం గనులశాఖ సర్వేయర్ ముందే రప్పించేశాడు. గనులశాఖ అనుమతించిన ప్రైవేటు సర్వేయర్ల వద్ద స్కెచ్‌లను పరిశీలన పేరుతో ముందుగానే రప్పించుకున్నాడు.ఆ తర్వాత ఇక్కడి నుంచే కథ నడిపాడు. స్కెచ్‌లను హెక్టారుకు రూ.3 లక్షల వరకు సదరు సర్వేయర్ విక్రయించాడు. కొందరు వ్యాపారులు 5, 10, 15 హెక్టార్లకు అప్లికేషన్లు దాఖలు చేయగా ఈ పెద్ద స్కెచ్‌లకు రూ.10 లక్షల వరకు డబ్బులు గుంజేశాడు. రౌతులపూడి క్వారీలకు డిమాండ్ ఉండడంతో సుమారు 60 క్వారీల స్కెచ్‌లు తన వద్దే ఉంచుకున్నాడు. స్కెచ్ ఉన్న దరఖాస్తుదారుడికి లీజు అవకాశాలు పుష్కలంగా ఉండడంతో అనేక మంది వ్యాపారులు వీటిని సదరు సర్వేయర్ వద్ద కొనుగోలు చేశారు.రవి అనే వ్యాపారి సత్య ఇంజనీరింగ్ పేరుతో పలు పేర్లు మార్చి ఏడు దరఖాస్తులు దాఖలు చేశారు.ఈ మైనింగ్ ప్రాంతం స్కెచ్‌లన్నీ ఈయన ముందే కొనేశాడు. సదరు సర్వేయర్ అడ్డంగా సహకరించాడు. రౌతులపూడి క్వారీకి సంబంధించి దాదాపు 28 మంది వ్యాపారులు లక్షలకు లక్షలు సర్వేయరుకు ముట్టజెప్పారు. మెట్ట ప్రాంతానికి చెందిన ఓ కాంట్రాక్టర్ కంపెనీ ఆరు దరఖాస్తులు చేయగా స్కెచ్‌లకు భారీగా ముట్టజెప్పింది. సదరు ఉద్యోగి మూడు రోజుల వ్యవధిలో అర కోటిపైనే జేబు నింపేసుకున్నాడు. కాకినాడ సర్వేయర్ జూనియర్ కావడం రాజమహేంద్రవరం ఏడీ కార్యాలయ సర్వేయర్‌కు బాగా కలిసొచ్చింది.

ఇక్కడా వైసీపీ నేతలే..!

అప్లికేషన్ ఆన్‌లైన్‌లో దా ఖలు చేయడానికి సమయం పట్టడం, కొత్త వ్యాపారులకు అవగాహన లేకపోవడంతో సదరు సర్వేయర్ ఏకంగా ఎనిమిది మందిని పురమాయించి రాజమహేంద్రవరంలో ఓ అపార్ట్‌మెంట్ నుంచి వంద హెక్టార్ల మైనింగ్ కోసం వ్యాపారుల తరఫున 15 లీజు దరఖాస్తులు చేయించారు.కాకినాడ గనుల శాఖలో అవుట్‌సోర్సింగ్ మాజీ మహిళా ఉద్యోగి సైతం కొందరు వ్యాపారుల తరఫున దరఖాస్తులు దాఖలు చేశారు.ఇదిలా ఉంటే వచ్చిన దరఖాస్తులను సోమవారం నుంచి పరిశీలించి ఎవరు ముందుగా లీజులకు దరఖాస్తు చేశారు? స్కెచ్‌లు ఎవరివి పక్కాగా ఉన్నాయో నిర్ధారించి లీజులు ఖరారు చేయనున్నారు.దరఖాస్తుల్లో అనేక మంది వైసీపీ వ్యాపారులు ఉండడంతో లీజుల కోసం వీరు సైతం చక్రం తిప్పుతున్నారు.



అమల్లోకి మైనింగ్ కొత్త పాలసీ

14 వరకు సీనరేజి కాంట్రాక్టు గడువు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మైనర్ మినరల్ పాలసీ, ఇసుక ఉచిత విధానంతో కొత్త మైనింగ్ పాలసీని అమల్లోకి తెచ్చింది. ఈ మేరకు గత నెల 26వ తేదీనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గెజిట్‌లో నోటిఫికేషన్ విడుదల చేశారు. దీంతో జిల్లాలో చాలా కాలం తర్వాత మైనింగ్ సందడి మొదలైంది. మాన్యువల్‌గానే ఇసుక తీయాలని కొత్త పాలసీలో ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం డీసిల్టేషన్‌కే అనుమతి ఉందని.. ఓపెన్ రీచ్‌లలో ఇసుక తవ్వకాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో మైనింగ్ విధానం ధ్వంసమైన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఏప్రిల్ 29న కొత్తపాలసీపై ప్రభుత్వం ఓ సర్క్యులర్ జారీ చేసిన సంగతి తెలిసిందే. దానిని అధికారికంగా అమల్లోకి తెచ్చారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బిల్డింగ్,రోడ్ మెటల్, గ్రానైట్,గ్రావెల్, లేటరైట్ గనులు ఉన్నాయి. అప్పట్లో 250 లీజు దరఖాస్తులను వైసీపీ పెండింగ్‌లో పెట్టింది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వాటిని పరిశీలించి అర్హులకు లీజు ఇవ్వనుంది. కొత్త దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ముందు పాతవి క్లియర్ చేయనున్నారు. ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌వోపీ) ప్రకారం 2023 మార్చి 13 నాటికి పైబడిన పెండింగ్ మినరల్ కన్సెషన్ దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించనున్నారు. అర్హత ఉంటే ఆమోదం తెలిపి డిపాజిట్ కట్టించుకుంటారు.గ్రానైట్, మార్బుల్, బిల్డింగ్ మెటీరియల్‌కు తాజాగా దరఖాస్తు చేసుకోవాలి. ఇండస్ట్రియల్ మినరల్ కోసం వేలం పద్ధతి ఉంటుంది. దరఖాస్తులన్నీ ఆన్‌లైన్‌లో జరుగుతాయి. రోడ్ మెటల్ హెక్టారుకు రూ.80 వేలు, గ్రావెల్‌కు రూ. 65 వేలు, గ్రానైట్‌కు రూ. లక్షా 85 వేల వరకూ డిపాజిట్ చేయవలసి ఉంది.

14 వరకూ సీనరేజి కాంట్రాక్టు

సీనరేజి కాంట్రాక్టు గడువు ఈ నెల 14వ తేదీ తేదీ వరకూ ఉంది. గతంలో మైనింగ్ అధికారులే సీనరేజి వసూలు చేసేవారు.కానీ వైసీపీ ప్రైవేట్ కాం ట్రాక్టరుతో ముందుగానే డిపాజిట్ కట్టించు కుని సీనరేజీ వసూళ్లను అప్పగించింది.ఇది చాలా మందికి ఇబ్బంది కరంగా మారింది.మరి ప్రభుత్వం ఈ నెల 14వ తేదీ తర్వాత ఏం చేస్తుందో చూడాలి.

అల్లూరి స్ఫూర్తి.. నేటి యువతకు ఆదర్శం



అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

- కలెక్టర్ షాన్‌మోహన్

కలెక్టరేట్(కాకినాడ), జూలై 4(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చూపిన ధైర్యసాహసాలు వెలకట్టలేనివని, ఆయన అందించిన స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. అల్లూరి 128వ జయంతి సందర్భంగా కాకినాడ నాగమల్లితోట కూడలిలోని ఆయన విగ్రహానికి శుక్రవారం కలెక్టర్ షాన్‌మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్‌మీనా, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించడంలో మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు కీలక పాత్ర పోషించారన్నారు. ఎంపీ సతీష్‌బాబు మాట్లాడుతూ బ్రిటీషర్ల దౌర్జన్యాలపై అల్లూరి పెద్దఎత్తున తిరుగుబాటు చేశారన్నారు. కార్యక్రమంలో డీటీడబ్ల్యువో నాగమల్లేశ్వరరావు, సెట్రాజ్ సీఈవో మల్లికార్జునరావు, అల్లూరి సీతారామరాజు స్మారక కళా వేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.

అల్లూరికి ఎస్పీ ఘన నివాళి

కాకినాడక్రైం, జూలై4(ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి ఎస్పీ జి.బిందుమాధవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా అల్లూరి చేసిన తిరుగుబాటు, ఉద్యమ స్ఫూర్తిని ఆయన కొనియాడారు. జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనాధికారి మూర్తి, ఆర్ఐ నరసింహమూర్తి, వివిధ విభాగాల సీఐలు, పోలీసు సిబ్బంది, పరిపాలనా సిబ్బంది పాల్గొన్నారు.



అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

అన్నవరం ప్రసాదం.. ఆషాఢంలో అదరహో



7

నేడు కాలుష్య నియంత్రణ బోర్డులో అనలిస్ట్ పోస్టులకు పరీక్షలు: డీఆర్‌వో

కలెక్టరేట్(కాకినాడ), జూలై 4(ఆంధ్ర జ్యోతి): ఏపీపీఎస్సీ ద్వారా కాలుష్య నియంత్రణ బోర్డులో అనలిస్ట్ గ్రేడ్-2 పోస్టులకు పరీక్షలను శనివారం నిర్వహిస్తున్నట్టు జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు తెలిపారు. సర్టిఫికెట్ పరిశీలనకోసం తాత్కాలికంగా అడ్మిషన్ పొందిన అభ్యర్థులకు కంప్యూటర్ ప్రొఫీషియన్సీ పరీక్షలు ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు, మధ్యాహ్నం ఒంటిగంటనుంచి 2గంటలవరకు, సాయంత్రం 4.30నుంచి 5.30గంటల వరకు సూరంపాలెం ఆదిత్యలో జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రంలోకి గంట ముందు నుంచి అనుమతిస్తారన్నారు.

జాతీయ ఉపాధ్యాయ అవార్డుకు 13లోపు దరఖాస్తు చేసుకోవాలి

- డీఈవో పిల్లి రమేష్

కాకినాడ రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలోని అన్ని యాజమాన్యాల్లోను ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేసే అన్ని కేటగిరీలకు చెందిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఈ నెల 13వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈవో పిల్లి రమేష్ పేర్కొన్నారు. అర్హత గల ఉపాధ్యాయులంతా http://nationalawardstoteachers.education.gov.inలో పతిపాదనలు సమర్పించాలన్నారు.

అదృశ్యమైన యువకుడి దారుణ హత్య

- పాతిపెట్టిన పది రోజుల అనంతరం వెలుగు చూసిన వైనం
- సామర్లకోట మండలం పి.వేమవరంలో ఘటన

7

చెడు వ్యసనాలకు బానిసలై.. ఇళ్ల వద్ద పార్కింగ్ బైక్‌ల చోరీలు

7

కాకినాడ నగరంలో ఉన్న జేఎన్‌టీయూకే 11వ స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు రాష్ట్ర గవర్నర్, వర్సిటీ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇదే కళాశాల పూర్వపు విద్యార్థి, అమెరికాలోని బోస్టన్ గ్రూప్ ఛైర్మన్ కోట సుబ్రహ్మణ్యానికి గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. అలాగే 99 మంది రీసెర్చ్ స్కాలర్స్‌కు పీహెచ్‌డీ అవార్డులు, 35 మందికి బంగారు పతకాలు, ఐదుగురికి ఎండోమెంట్ అవార్డులను అందజేశారు. గంటకుపైగా సాగిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది.

కనుల పండువగా స్నాతకోత్సవం






కాకినాడలో శుక్రవారం జరిగిన జేఎన్‌టీయూకే స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ నుంచి బంగారు (పసుపు) పతకాలు, పీహెచ్‌డీ పట్టాలు (తెలుపు గౌను) అందుకుంటున్న దృశ్యం

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

స్నాతకోత్సవం సందర్భంగా జేఎన్‌టీయూకే లోని అలూమ్నీ ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. క్యాంపస్ కళాశాలలోని విద్యార్థులు నిర్వహించిన పలు సంప్రదాయాలకు చెందిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

జేఎన్‌టీయూకే స్నాతకోత్సవంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం







ఈ విజయం అమ్మలది కూడా..




బంగారు పతకాలు పొందిన తర్వాత తమ తల్లులతో ఆనందాన్ని పంచుకుంటున్న విద్యార్థినులు.. తన తల్లితో ఓ విద్యార్థి



స్నాతకోత్సవంలో కులపతి నజీర్‌కు జ్ఞాపిక అందిస్తున్న వర్సిటీ ఉపకులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్

పీహెచ్‌డీలు, బంగారు పతకాలు ప్రదానం

జేఎన్టీయూకే, జూలై 4(ఆంధ్రజ్యోతి): కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కొందరు పీహెచ్‌డీలు, బంగారుపతకాలు అందుకున్నారు. వారిలో కొందరి అభిప్రాయాలు ఇలా ఉన్నాయి....

• బంగారు పతకాలు



మార్కులకోసం చదవకూడదు

విద్యార్థులు మార్కులకోసం కాకుండా సబ్జెక్టుపరంగా చదివితే విజయం సాధించవచ్చు. సీఎస్ఈలో బంగారు పతకం సాధించడం చాలా సంతోషంగా ఉంది. సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించడమే నా లక్ష్యం.

- కలిశెట్టి పావని, బంగారుపతకం



స్టార్టప్ ప్రారంభించడమే లక్ష్యం

సీఎస్ఈ ఏఐలో టాపర్‌గా నిలిచి బంగారుపతకం సాధించాను. స్టార్టప్ కంపెనీ ప్రారంభించి ఉన్నత స్థానంలోకి చేరుకోవడమే నా లక్ష్యం.

- షేక్ సులేమాన్, బంగారు పతకం



ఎంటర్‌ప్రెన్యూర్ కావడమే నా కోరిక

వర్సిటీ అనుబంధ కళాశాలల పరిధిలో 9.08 సీజీపీఏ పాయింట్లతో సీఎస్ఈ (ఎంఈ)లో టాపర్‌గా నిలిచి, అల్లం అప్పారావు బంగారు పతకాన్ని, సీఎస్ఈలో టాపర్‌గానూ మొత్తం 3 పతకాలు సాధించాను. ప్రస్తుతం శాప్‌లో పనిచేస్తున్నాను.

- జె.విశాలసుబ్బలక్ష్మి, బంగారు పతకం

• పీహెచ్‌డీ అవార్డులు



ఈసీఈలో పరిశోధన

అక్యులర్ ఆర్టిఫిక్స్‌లో పరిశోధన చేశాను. ఈఈజీలో అవాంతరాలు ఏర్పడినప్పుడు ఎంఎల్ ఆల్గోరిధం ద్వారా ఏవిధంగా వాటిని నియంత్రించవచ్చో కనుగొన్నాను.

- డి.శ్యామ్‌ప్రసాద్, పీహెచ్‌డీ



నూతనమందులను కనుగొనవచ్చు

బయోఇన్ఫర్మేటిక్స్‌లో ప్రొటీన్ నిర్మాణం, ప్రెడిక్షన్ ద్వారా నూతన మందులను కనుగొనే విధానాన్ని కనిపెట్టాను. దీంతో నూతన పద్ధతిలో మందులను కనుగొనవచ్చు.

- డాక్టర్ టి.సుధారాణి, పీహెచ్‌డీ




డేటా పొందాలంటే అనుమతి తప్పనిసరి

క్లౌడ్ కంప్యూటింగ్ సెక్యూరిటీలో ఉన్న డేటాను పొందాలంటే దానిని క్రియేట్ చేసిన వ్యక్తినుంచి తప్పనిసరిగా అనుమతి పొందాలి. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నాను.

- ఈ.రవికుమార్, పీహెచ్‌డీ

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

రెండో షెడ్యూల్‌లో ఎన్సీ 24




నాగచైతన్య కథానాయకుడిగా కార్తీక్ దండు దర్శకత్వంలో ఓ చిత్రం (ఎన్సీ-24- వర్కింగ్ టైటిల్) తెరకెక్కుతోంది. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోంది. శుక్రవారం హైదరాబాద్‌లో రెండో షెడ్యూల్‌ను ప్రారంభించినట్లు యూనిట్ తెలిపింది. నెలరోజుల పాటు సాగే ఈ షెడ్యూల్‌లో నాగచైతన్యతో పాటు ప్రధాన తారాగణం అంతా పాల్గొంటోంది. ఈ సందర్భంగా యూనిట్ నాగచైతన్య పోస్టర్‌ను విడుదల చేసింది. ఒక చేతిలో గొడ్డలి, మరో చేతిలో తాడుతో మాస్ లుక్‌లో నాగచైతన్య ఆకట్టుకున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: రఘుల్ ధరుమాన్

వైరల్ వయ్యారి



గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి కథానాయకుడిగా పరిచయమవుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'జూనియర్'. రాధాకృష్ణ దర్శకత్వంలో వారాహి చలనచిత్రం బేనర్‌పై రజనీ కొర్రపాటి నిర్మించారు. శ్రీలీల కథానాయిక. ఈ నెల 18న ఈ చిత్రం విడుదలవుతోంది. చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచింది. 'జూనియర్' నుంచి రెండో పాటను యూనిట్ శుక్రవారం విడుదల చేసింది. 'వైరల్ వయ్యారి' అంటూ సాగే ఈ గీతానికి కల్యాణ్ చక్రవర్తి సాహిత్యం అందించారు. దేవి శ్రీ ప్రసాద్ స్వరాలందించడంతో పాటు హరిప్రియతో కలసి ఆలపించారు. దేవి సంగీతంతో పాటు కిరీటి రెడ్డి, శ్రీలీల స్టెప్పులు ఈ పాటకు ప్రత్యేకాకర్షణగా నిలిచాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: కె. కె. సెంథిల్ కుమార్

పల్లెటూరి సరదాలు



మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోసెల ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న గ్రామీణ నేపథ్య వినోదాత్మక చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. నటి, నిర్మాత ప్రవీణ పరుచూరి ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. రానా దగ్గుబాటి సమర్పణలో గోపాల కృష్ణ పరుచూరి, ప్రవీణ పరుచూరి నిర్మిస్తున్నారు. ఈనెల 18న థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. మనోజ్ చంద్ర రికార్డ్ డ్యాన్స్ స్టూడియోని నడుపుతున్న యువకుడిగా కనిపించాడు. పల్లెటూరి జీవితాన్ని, సరదాలని అద్భుతంగా ఈ చిత్రంలో చూపించబోతున్నామని చిత్రబృందం పేర్కొంది.

జెన్కో జోరు.. రికార్డు స్థాయిలో విద్యుదుత్పత్తి

- మార్కెట్లో కొనకుండానే కరెంటు సరఫరా
- అందుబాటులోకి శ్రీశైలం జలవిద్యుత్
- మొత్తం 199.498 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి
- డిమాండ్‌కు సరిపడా అందడంతో.. బయట కొనుగోలు చేయని డిస్కంలు

అమరావతి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): బహిరంగ మార్కెట్లో విద్యుత్ కొనుగోళ్లకు వెళ్లకుండానే.. డిమాండ్‌కు సరిపడా కరెంటును ఏపీ జెన్‌కో ఉత్పత్తి చేస్తోంది. శుక్రవారం రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసింది. రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థలు అందించిన సమాచారం మేరకు.. శుక్రవారం 199.498 మిలియన్ యూనిట్లను అవి ఉత్పత్తి చేశాయి. దీంతో.. మార్కెట్లో ఒక్క యూనిట్‌ను కూడా కొనుగోలు చేయకుండా డిస్కంలు డిమాండ్‌ను తట్టుకున్నాయి. శుక్రవారం ఏపీ జెన్కో ఆధ్వర్యంలోని థర్మల్ విద్యుత్కేంద్రాల్లో 78.015 మిలియన్ యూనిట్లు, జలవిద్యుత్కేంద్రాల్లో 19.869 మిలియన్ యూనిట్లు, జెన్కో సోలార్ కేంద్రాల్లో 1.588 మిలియన్ యూనిట్లు, సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ల 10.938 మిలియన్ యూనిట్లు, ఐపీపీ (సెయిల్, హెచ్ఎన్‌పీసీఎల్) 37.945 మిలియన్ యూనిట్లు, పవన విద్యుత్ 57.946 మిలియన్ యూనిట్లు, ప్రైవేటు సోలార్ 18.383 మిలియన్ యూనిట్లు, అంతర్రాష్ట్ర ఉత్పత్తి 1.206 మిలియన్ యూనిట్లు.. మొత్తం 199.498 మిలియన్ యూనిట్లను విద్యుత్ సంస్థలు అందించాయి. డిమాండ్ కూడా అంతే ఉండడంతో డిస్కంలు మార్కెట్లో కొనుగోలు చేయలేదు. శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్కేంద్రంలో ఉత్పత్తి కొనసాగుతోంది. 720 మెగావాట్లు అందుబాటులోకి వచ్చింది. కృష్ణపట్నం థర్మల్ మూడో యూనిట్ నుంచి 750 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయింది. వీటితో కలిపే 199.498 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి జరిగింది. ఇంకోవైపు.. థర్మల్ విద్యుదుత్పత్తి బాగానే ఉన్నందున ప్లాంట్లలో బొగ్గు నిల్వలను ఇంకా పెంచాలని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నారు. వీటీపీఎస్‌లో రోజుకు 41,500 మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరం కాగా.. 13 రోజులకు సరిపడా 5,48,586 టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఆర్‌టీపీపీలో రోజుకు 28,500 టన్నులు అవసరం కాగా.. రెండున్నర రోజులకు సరిపడా 74,549 టన్నుల నిల్వలే ఉన్నాయి. కృష్ణపట్నం థర్మల్ ప్లాంట్‌లో రోజుకు 29,000 టన్నుల బొగ్గు అవసరం కాగా.. భారీగా 2,30,020 టన్నుల నిల్వలు ఉన్నాయి. సెయిల్‌లో రోజుకు 20,000 మెట్రిక్ టన్నుల బొగ్గుకు గాను 4,72,705 టన్నుల నిల్వలు ఉన్నాయి.

బకాయిలతో డిస్కంలు విలవిల..

రూ.7,562.48 కోట్ల బకాయిలు రాష్ట్ర డిస్కంలను భయపెడుతున్నాయి. నెలలోపే విద్యుత్ బకాయిలను తీర్చాలన్న నిబంధనలను దాటిన మొత్తాలు రూ.3,513.34 కోట్లు ఉన్నాయి. ఈ నెలలో చెల్లించాల్సిన బకాయిలు రూ.4,049.14 కోట్లు. ఈ మొత్తాలను తీర్చడానికి నిధుల కోసం డిస్కంలు అన్వేషణ ప్రారంభించాయి. అప్పులు తీర్చడానికి కొత్త అప్పులు చేయడానికి సిద్ధమవుతున్నాయి.

ఇక 'స్మార్ట్' రేషన్ కార్డులు

- ఏటీఎం కార్డుల్లా రూపకల్పన
- క్యూఆర్ కోడ్‌తో వివరాలు ప్రత్యక్షం
- పాత కార్డుల స్థానంలో కొత్త కార్డులు
- నేతల ఫొటోలు లేకుండా ముద్రణ
- ప్రభుత్వ అధికారిక చిహ్నం, లబ్ధిదారు ఫొటో ఉండేలా చర్యలు
- సిద్ధమవుతున్న కొత్త స్మార్ట్ కార్డులు
- వచ్చే నెలలో పంపిణీకి ఏర్పాట్లు



అమరావతి, జూలై 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రేషన్ కార్డుల రూపుమారుతోంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం కార్డులకు పార్టీ రంగులు పులిమేసి.. వాటిపై ఒకవైపు జగన్ బొమ్మ, మరోవైపు వైఎస్ రాజశేఖరరెడ్డి బొమ్మను ముద్రించి పంపిణీ చేసింది. ఇప్పుడు వాటికి స్వస్తి చెప్పి.. రాజకీయ పార్టీల రంగులు లేకుండా, నేతల బొమ్మలు ముద్రించకుండా కొత్త కార్డులను రూపొందిస్తున్నారు. పాత వాటి స్థానంలో ఈ కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు ఇకపై కొత్తగా మంజూరు చేసే కార్డులన్నీ కూడా స్మార్ట్ కార్డులుగానే ఉండనున్నాయి. బ్యాంకు ఏటీఎం కార్డు తరహాలో క్యూఆర్ కోడ్‌తో ఈ స్మార్ట్ రేషన్ కార్డును రూపొందిస్తున్నారు. ఈ కార్డుల జారీకి పౌరసరఫరాల శాఖ ఇప్పటికే కసరత్తును పూర్తి చేసింది. స్మార్ట్ రేషన్ కార్డుపై ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, మరోవైపు కార్డుదారు (కుటుంబ పెద్ద) ఫోటో ఉంటాయి. ఆ రేషన్ కార్డు నంబరు, రేషన్‌షాపు నంబరు తదితర వివరాలుంటాయి. కార్డు వెనుకవైపు లబ్ధిదారు కుటుంబ సభ్యుల వివరాలుంటాయి. ఈ స్మార్ట్ రేషన్ కార్డును రేషన్ డీలర్ల వద్ద ఉండే ఈ-పోస్ యంత్రాల సహాయంతో స్కాన్ చేస్తే ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలతో పాటు రేషన్ సరుకుల వినియోగానికి సంబంధించిన పూర్తి సమాచారం ప్రత్యక్షమవుతుంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించే ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణ కోసం ఏపీటీఎస్ ద్వారా టెండరు ప్రక్రియ పూర్తి చేశారు. ప్రస్తుతం ముద్రణ దశలో ఉన్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను వచ్చే నెలలో పంపిణీ చేసేందుకు పౌరసరఫరాలశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

2 లక్షల కుటుంబాలకు కొత్తగా లబ్ధి

రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1.46 కోట్లకుపైగా కుటుంబాలకు రేషన్ కార్డులు ఉన్నాయి. వైసీపీ హయాంలో అర్హతలున్న నవదంపతులు, పేదలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నా అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో లక్షల సంఖ్యలో దరఖాస్తులు మూలనపడి ఉన్నాయి. అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో అర్హులైనవారందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. దీంతోపాటు తల్లిదండ్రుల నుంచి వేరుపడిన వారికి స్ప్లిట్ కార్డులు, ఉన్న రేషన్ కార్డులలో సభ్యుల చేర్పులు, తొలగింపులు, చిరునామాల మార్పులకు అవకాశం కల్పిస్తూ గత మే నెలలో దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. దీంతో ప్రతి జిల్లా నుంచి లక్షలాదిగా వచ్చిపడిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం 1,47,187 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారిలో 89,864 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 38,046 మంది దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించారు. కుటుంబ విభజన (స్ప్లిట్) కార్డుల కోసం 1,43,745 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,09,787 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 20,403 దరఖాస్తులను తిరస్కరించారు. ఇలా కొత్తగా మంజూరు చేసిన దాదాపు 2 లక్షల కొత్త రేషన్ కార్డులలోని లబ్ధిదారులకు సెప్టెంబరు నెల నుంచి రేషన్ సరుకులు పంపిణీ చేసే అవకాశం ఉంది. కొత్తగా వచ్చిన కార్డులతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.48 కోట్లకు చేరింది.

అన్నవరం ప్రసాదం.. ఆషాఢంలో అదరహో

- ఒక్కనెలలోనే సుమారు 10 లక్షల ప్యాకెట్ల అమ్మకాలు
- అదనపు కౌంటర్లు, సిబ్బందికి ప్రత్యేక విధులు
- ఇప్పటికే సమకూరిన రూ.50లక్షల ఆదాయం


సత్యదేవుడి ప్రసాదం


అమ్మకాలకు కౌంటర్లో సిద్ధంగా ఉన్న ప్రసాదం ప్యాకెట్లు

అన్నవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): సత్యదేవుడి ప్రసాదం అంటే ఆకు కూడా వదలకుండా నాకేస్తారు. అంతటి అమృతమైన స్వామివారి ప్రసాదం అద్భుతమైన విక్రయాలు ఆషాడమాసంలో జరుగుతాయి. సహజంగా ఆషాడం శూన్య మాసం కావడంతో భక్తుల సంఖ్య అతి తక్కువగా ఉంటు ంది. అయితే ఆషాడమాసంలో సత్యదేవుడి ప్రసాదానికి అధిక డిమాండ్ నెలకుని భారీ ఎత్తున అమ్మకా లుంటాయి. ఒక్క ఆషాఢంలోనే సుమారు రూ.10లక్షల ప్యాకెట్ల విక్రయాలు జరుగుతాయని అధికారుల అంచనా. ఆషాఢమాసంలో తలుపులమ్మ లోవ దేవస్థానానికి భక్తులు అధికంగా తరలివెళుతుంటారు. తిరుగు ప్రయాణంలో వారంతా సత్యదేవుడి స్వామివారి ప్రసాదాలను కొనుగోలు చేసుకుని తమ స్వస్థలాలకు వెళ్లి బంధుమిత్రులకు పంచుతుంటారు. ఆషాఢమాసంలో కేవలం ప్రసాదాల విక్రయాల ద్వారా స్వామివారి ఖజానాకు రూ.2 కోట్లమేర ఆదా యం వస్తుంది. ఈ ప్రసాదం విక్రయాలు ఆది వారం, మంగళవారం, గురువారాల్లో మాత్రమే అధికంగా ఉంటాయి. వీటి కోసం దేవస్థానం యంత్రాంగం అన్న వరం జాతీయ రహదారిపై ఉన్న రెండు నమూనాలయాలు, తొలిపావంచా వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయడమే కాకుండా సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయిస్తుంటారు. ఆషాఢం వారంలో మూడు రోజులు ప్రసాదం తయారు చేసే వంటస్వాములు, ప్యాకింగ్ సిబ్బంది కష్టపడుతుంటూనే ఉంటారు. ప్రసాదం తయారీకేంద్రంలో నిరంతర పర్యవేక్షణతో అమ్మకాల సమయంలో ఎక్కడా లేదు అనకుండా కౌంటర్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ సిబ్బంది శ్రమిస్తుంటారు. శుచి, రుచితో కూడిన ప్రసాదం అందించడమే లక్ష్యమని ఈవో సుబ్బారావు పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఆషాఢ మాసంలో ఇప్పటివరకు 2 లక్షల 50వేల ప్యాకెట్లు విక్రయాలు జరగగా రూ.50లక్షల ఆదాయం లభించినట్టు ఆలయ అధికారులు తెలిపారు.


డొంకరాయి జలాశయంలో పెరిగిన నీటి నిల్వలు

జలాశయాలు కళకళ

మోతుగూడెం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): వారం రోజులుగా వర్షాలకు సీలేరు కాంప్లెక్స్‌లోని జలాశయాల్లో నీటి మట్టాలు స్వల్పంగా పెరిగాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న నీటి నిల్వలతో కళకళలాడుతున్నాయి. గురువారానికి జోలాపుట్టు జలాశయానికి 8936 క్యూసెక్కులు, బలిమెలకు 19,439, సీలేరుకు 1655, డొంకరాయికి 4030క్యూసెక్కుల నీటి నిల్వలు చేరాయి. గత 24గంటల్లో 250 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు జెన్‌కో అధికారులు తెలిపారు. ప్రస్తుతం బలిమెల, జోలాపుట్‌లో 28.91 టీఎంసీల నీటి నిల్వలు ఉండగా, ఇందులో ఏపీ వాటాగా 16.07 టీఎంసీలు ఉన్నాయి. గుంటవాడ, డొంకరాయి జలాశయాల్లో కలిపి 6.67 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం సీలేరు కాంప్లెక్స్‌లో 22.74 టీఎంసీల నిల్వలున్నాయి. డిమాండ్ మేరకు కాంప్లెక్స్‌లో రోజుకు 4 నుంచి 5 మిలియన్ యూనిట్ల వరకూ విద్యుదుత్పత్తి చేస్తున్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

రాజమహేంద్రవరం, జూలై 4(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ గంధం సునీత తెలిపారు. ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారం కావడానికి వీలుగా ముందస్తుగా కసరత్తు చేయడం జరిగిందన్నారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్, ప్రమాదాలు, బ్యాంకు సంబంధిత, ప్రీలి టిగేషన్ తదితర కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

రేపు అంతర్ జిల్లా ఈత పోటీలకు ఎంపికలు

కార్పొరేషన్ (కాకినాడ), జూలై 4 (ఆంధ్రజ్యోతి): అంతర్ జిల్లా 10వ సబ్ జూనియర్స్, సీనియర్స్ ఈత పోటీలకు కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలోని స్విమ్మింగ్ పూల్‌లో ఆదివారం ఎంపికలు జరుగుతాయని కాకినాడ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి సతీష్, ముఖ్య సలహాదారు మంగా వెంకట శివరామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19, 20 తేదీల్లో ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగే పోటీలకు 2008 నుంచి 2014 మధ్య పుట్టిన వారితో బాల, బాలికల జిల్లా జట్లు ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తి కలిగిన వారు ఉదయం 9 గంటలకు వయస్సు ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలని అసోసియేషన్ కార్యదర్శి ఇరుసుమళ్ల రాజు కోరారు. వివరాలకు 9246690466లో సంప్రదించాలన్నారు.

మోటార్‌సైకిల్ ఢీకొని ఇద్దరికి గాయాలు

అమలాపురం రూరల్, జూలై 4(ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా జాతీయ రహదారిపై పేరూరు శివారు తోట్లపాలెం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు పట్టణ సీఐ పి.వీరబాబు తెలిపారు. మలికిపురం మండలం లక్కవరం గ్రామానికి చెందిన అరిగెల నాగేశ్వరరావు, రుద్రరాజు పాండురంగరాజు మోటారు సైకిల్‌పై అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బంధువులను పరామర్శించేందుకు బయలుదేరారు. బోడసకుర్రు బ్రిడ్జి దాటిన తరువాత తోట్లపాలెం వద్దకు వచ్చేసరికి ఎదురుగా ఎన్‌ఫీల్డ్ మోటారుసైకిల్ వేగంగా వచ్చి వారి వాహనాన్ని ఢీకొంది. నాగేశ్వరరావు తీవ్రంగా గాయపడగా పాండురంగరాజు స్వల్ప గాయాలపాలయ్యాడు. వారిని స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ వీరబాబు తెలిపారు.

గొల్లప్రోలు బైపాస్‌రోడ్డులో ఘర్షణ

ఒకరికి కత్తిపోట్లు

గొల్లప్రోలు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు బైపాస్‌లో 216వ జాతీయరహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన ఘర్షణలో వ్యక్తి కత్తిపోట్లుకు గురై తీవ్రంగా గాయపడ్డాడు. బైపాస్ నుంచి తాటిపర్తి రోడ్డులోకి వెళ్లే పాయింట్ వద్ద అనిశెట్టి వంశీకి, జ్యోతుల రాము, ఊటా ఇంద్ర, మరో వ్యక్తికి వివాదం జరిగింది. ఇది తీవ్ర రూపం దాల్చి ఘర్షణకు దారితీయడంతో వంశీని కత్తితో పొడిచారు. తీవ్రంగా గాయపడిన అతడిని పిఠాపురంలోని ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. నిందితులపై గతంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో కేసులు ఉన్నట్టు సమాచారం. పిఠాపురం సీఐ జి.శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్ఐ రామకృష్ణ ఆసుపత్రిలో కత్తిపోట్లుకు గురైన వ్యక్తిని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.


కత్తిపోట్లుకు గురైన వంశీతో మాట్లాడుతున్న పోలీసులు

చెడు వ్యసనాలకు బానిసలై..
ఇళ్ల వద్ద పార్కింగ్ బైక్‌ల చోరీలు

గోకవరంలో 14 కిలోల గంజాయితో ముగ్గురి అరెస్ట్

16 బైక్‌లు స్వాధీనం

గోకవరం, జూలై 4(ఆంధ్రజ్యోతి): మోటారు సైకిళ్లపై గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్టు నార్త్‌జోన్ డీఎస్పీ వై.శ్రీకాంత్ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. గోకవరం గ్రామ శివారు బాపనమ్మ తల్లి గుడి వద్ద ఎస్ఐ పవన్‌కుమార్ తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో 2 మోటారుసైకిళ్లపై ముగ్గురు 2 గోనె సంచులతో అనుమానాస్పదంగా కనిపించారు. వారి వద్ద సంచులను పరిశీలించగా గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గోకవరం మండలం కామరాజుపేట గ్రామానికి చెందిన పాసం కొండలరావు, వాకాడ పవన్‌కుమార్, కాకర్ల వెంకటకుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా బైక్‌ల దొంగతనాలు బయట పడ్డాయన్నారు. పట్టుబడిన ముగ్గురు తూర్పుగోదావరి, కాకినాడ, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఒడిస్సా ప్రాంతాల్లో ఇళ్ల వద్ద పార్కింగ్ చేసిన మోటారుసైకిళ్లను దొంగిలించి కామరాజుపేట శివారున ఉన్న ఫారెస్ట్ చెక్‌పోస్టు సమీపంలోని పైపులైన్ వద్ద దాచేవారు. వాటిని గోకవరానికి చెందిన ఆవుల వంశీ ఏజెన్సీ ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడ గంజాయికి మారుబేరం చేస్తున్నట్టు విచారణలో తేలిందన్నారు. ప్రస్తుతం వంశీ పరారీలో ఉన్నాడు. నిందితుల నుంచి 14 కిలోల గంజాయి, దొంగిలించిన 14 మోటారుసైకిళ్లు, గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన రెండు మోటా రుసైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ముగ్గురు వ్యక్తులు చెడు వ్యసనాలకు బానిసలై అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు డీఎస్పీ పేర్కొన్నారు. సమావేశంలో కోరుకొండ సీఐ వై.సత్యకిషోర్ సిబ్బంది పాల్గొన్నారు.


పట్టుబడిన నిందితులతో పోలీసులు, స్వాధీనం చేసుకున్న బైక్‌లు



విద్యుత్ శాఖ నిర్లక్ష్యం...
మెయిన్ వైర్ తగిలి బాలిక మృతి

కొవ్వూరు మండలం ధర్మవరంలో సంఘటన

ఆసుపత్రి ఎదుట గ్రామస్తుల ఆందోళన


సౌమ్యశ్రీ (ఫైల్‌ఫొటో)

కొవ్వూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం కారణంగా బాలిక మృతిచెందిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం ధర్మవరంలో జరిగింది. వివరాల ప్రకారం.. ధర్మవరం కొత్తపేట జగ్జీవన్‌రావు విగ్రహం సమీపంలో నివాసం ఉంటున్న జొన్నకూటి రామకృష్ణ, అరుణకుమారీకి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. గురువారం రాత్రి కురిసిన వర్షం, ఈదురుగాలులకు గ్రామంలో విద్యుత్ సరఫరా అయ్యే మెయిన్ వైరు జారి కిందకు వేలాడింది. శుక్రవారం రామకృష్ణ చిన్న కుమార్తె పాఠశాలకు వెళ్లడానికి పనులు చేసుకుంటూ ఇంటి ప్రాంగణంలో ఉన్న తాడుపై దుస్తులు ఆరేసుకుంటుంది. తాడు పై నుంచి (మనుషులకు తగిలే ఎత్తులో) విద్యుత్ మెయిన్‌వైరు వెళ్లడంతో సౌమ్యశ్రీ (15)కి విద్యుత్ షాక్ తగిలింది. ఇది గమనించిన అన్నయ్య అజయ్‌కుమార్, అతడి స్నేహితుడు కొడమంచిలి సిద్దూ సౌమ్యశ్రీని కాపాడే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నంలో ఇద్దరికి గాయాలయ్యాయి. సిద్దూ స్థానికంగా చికిత్స పొందగా అజయ్‌కుమార్, సౌమ్యశ్రీని కొవ్వూరు తీసు కువెళ్లేలోపు సౌమ్యశ్రీ మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు పెద్దఎత్తున ఆసుపత్రికి చేరుకుని ఆందోళన చేపట్టారు. విద్యుత్ వైర్లు కిందకు ప్రమాదకరంగా వేలాడుతున్నాయని.. పైకి కట్టాలని పంచాయితీ అధికారులు, పాలకులకు, విద్యుత్ లైన్ మెన్‌లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఇంకా ఎంతమంది బలైపోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అన్నివిధాలా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తల్లి తండ్రుల ఫిర్యాదు మేరకు కొవ్వూరు రూరల్ ఎస్ఐ కె.శ్రీహరిరావు కేసు నమోదు చేశారు. మృతదేహానికి ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. సౌమ్యశ్రీ ధర్మవరం జడ్పీ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతుంది. ఈనెలనెల పుట్టినరోజును చేసుకుంది. మరుసటి రోజే ఎంత దారుణం జరిగిపోయిందని బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.


ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

అదృశ్యమైన యువకుడి దారుణ హత్య

- పాతిపెట్టిన పది రోజుల అనంతరం వెలుగు చూసిన వైనం
- కాకినాడ జిల్లా పి.వేమవరంలో ఘటన
- పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు


హత్యకు గురైన కిరణ్‌కార్తీక్(ఫైల్)

సామర్లకోట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట మండలం పి.వేమవరంలో నొక్కు కిరణ్‌కార్తీక్ (24) అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకుల చేతిలో అత్యంత దారుణంగా హత్యకు గురయ్యాడు. మృతదేహాన్ని గుట్టుచప్పుడు కాకుండా గ్రామ శివారున జగనన్న లేఅవుట్ మైదానంలో గొయ్యితీసి పూడ్చివేశారు. పది రోజుల అనంతరం హత్యోదంతం వెలుగుచూసింది. మృతుడి తండ్రి వెంకటరమణ తన కుమారుడు కనిపించడం లేదంటూ సామర్లకోట పోలీసులకు గత నెల 27న ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి గాలింపు చేపట్టారు. మృతుడు సంఘటనకు ముందువరకూ వినియోగించిన సెల్‌ఫోన్‌లో నిక్షిప్తమైన కాల్ నంబర్ల ఆధారంగా ఇద్దరు యువకులను పోలీ సులు అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించడంతో వాస్తవం బయటకు వచ్చింది. కార్తీక్‌ను హత్య చేసినట్టుగా భావించి అదే గ్రామానికి చెందిన నులకతట్టి కృష్ణ ప్రసాద్, అతడి మరో స్నేహితుడు వినోద్‌ను శుక్రవారం బ్రహ్మానందపురం జగనన్న లేఅవుట్ వద్దకు తీసుకురాగా కార్తీక్‌ను హతమార్చిన అనంతరం పాతిపెట్టిన గొయ్యిని పోలీసుల కు చూపించడంతో మృత దేహాన్ని వెలుపలికి తీశారు. అయితే హత్య జరిగిన పది రోజుల అనంతరం నిందితులు గ్రామ రెవెన్యూ అధికారి వద్ద లొంగి పోయినట్టు పోలీసులు చెబుతున్నారు. అనంతరం పంచనామాల ప్రక్రియ పూర్తిచేసి నింది తులను కాకినాడ కోర్టు ఎదుట శుక్రవారం హాజ రుపరిచారు. ఘటనా స్థలానికి చేరుకున్న మృతుడి కుటుంబసభ్యులు బోరున విలపించారు. తన కుమారుడిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వీర వెంకటరమణ పోలీసుల ఎదుట డిమాండ్ చేశాడు.

సెల్‌ఫోన్ సంభాషణలే కారణమా?

కిరణ్ కార్తీక్ దారుణ హత్యకు ప్రధాన కారణం హత్య చేసిన కృష్ణప్రసాద్ చెల్లెలతో కిరణ్ కార్తీక్ సెల్‌ఫోన్‌లో తరచూ మాట్లాడుతుండడమే నని తెలుస్తుంది. తొలుత కార్తీక్‌ను కృష్ణప్రసాద్ హెచ్చరించినప్పటికీ అతడు ఖాతరు చేయకుండా ఫోన్ సంభాషణలు కొనసాగించడాన్ని సహించలేక కార్తీక్‌ను ఎలాగైనా తప్పించాలని కృష్ణప్రసాద్ పథకం వేశాడు. ఇందుకు అతడి స్నేహితుడు వినోద్‌ను ఉపయో గించాడు. వినోద్ ద్వారా కార్తీక్‌ను మందు పార్టీ ఉందని గతనెల 24న రాత్రి బ్రహ్మానందపురం శివారు జగనన్న లేఅవుట్ వద్దకు పిలిపించి కార్తీక్ తల పై కర్రతో బలంగా మోది పీకనులిమి కిరాత కంగా హత్య చేశారు. అక్కడే గొయ్యి తవ్వి పూడ్చి వేసి ఇంటికి చేరుకున్నారు. అయితే ఇంకా పలు అంశాలను పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు.

'వంగవీటి రంగా కారణజన్ముడు'

మలికిపురం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): వంగవీటి రంగా కారణ జన్ముడని, మూడు దశాబ్దాలు క్రితం ప్రజల నుంచి దూరమైనా వారి మదిలో చిరస్థాయిగా ఉన్న మహా నాయకుడని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రంగా తనయుడు వంగవీటి రాధా అన్నారు. శుక్రవారం రంగా జయంతి సందర్భంగా కోనసీమ జిల్లా మలికిపురంలో రంగా నిలువెత్తు విగ్రహాన్ని అభిమానులు ఏర్పాటు చేయగా వారిద్దరూ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ రంగా ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు పాటుపడాలన్నారు. బడుగు, బలహీనవర్గాల కోసం నిరంతరం పోరాటం చేసి బడుగుల కోసమే ప్రాణాలు అర్పించిన మహానేత అన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెదకాపు, దిరిశాల బాలాజీ, గెడ్డం మహలక్ష్మిప్రసాద్, పినిశెట్టి బుజ్జి, ముప్పర్తి నాని, బొల్లం ప్రసాద్, ఎంపీపీ ఎంవీ సత్యవాణి తదితర నాయకులు పాల్గొన్నారు. వంగవీటి రాధాను చించినాడ వంతెన నుంచి యువకులు భారీగా ర్యాలీగా తీసుకువచ్చారు. దారి పొడవునా యువకులు నినాదాలు చేశారు.


మలికిపురంలో వంగవీటి రంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన వంగవీటి రాధా, ఎమ్మెల్యే దేవ

అరుణాచలేశ్వర ఆలయంలో ఆధ్యాత్మిక సందడి

ప్రత్తిపాడు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి అడ్డురోడ్డు వద్ద అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నుంచి ఆధ్యాత్మిక సందడి ప్రారంభమైంది. ఈ నెల 7న ఈ ఆలయంలో నాయినార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా 3రోజులు ముందు నుంచి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం ఆలయ వ్యవస్థాపకులు రామానంద స్వామి, ప్రముఖ నాయినార్ల చరిత్రకారిణి ఆధ్యాత్మిక ప్రవచన కర్తఅరుణాచల మాధవి ఆధ్వర్యంలో అర్చకులు గోపూజ, గణపతి హోమం, లక్ష్మీ హోమం, నవగ్రహ హోమాలు నిర్వహించారు.


గణపతి పూజ నిర్వహిస్తున్న వేద పండితులు

గండి పోశమ్మ ఆలయంలోకి వరదనీరు



గండి పోశమ్మ ఆలయంలోకి వచ్చిన వరద నీరు

దేవీపట్నం, జూలై 4(ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా దేవీపట్నం మండలం గొందూరు గ్రామంలో వేంచేసిఉన్న స్వయంభూ మాతృ శ్రీగండి పోశమ్మ ఆలయంలోకి వరద నీరు ప్రవేశించింది. దీంతో దర్శనాలను తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు. అనుమతించే తేదీ ప్రకటించేవరకు ఎవరు ఆలయ పరిసర ప్రాంతాలకు రాకూడదన్నారు.

వాడపల్లి క్షేత్రంలో సెల్‌ఫోన్లు భద్రపరుచుకునేందుకు
రూ.62 లక్షలకు టెండర్ హెచ్చుపాట


టెండర్లు నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్రేయపురం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల సెల్‌ఫోన్లు భద్రపరుచుకునేందుకు శుక్రవారం నిర్వహించిన టెండర్‌లో రూ.62 లక్షలకు ఓ వ్యక్తి హెచ్చుపాటను దక్కించుకున్నాడు. వాడపల్లి క్షేత్రంలో 7 ప్రదక్షిణలు నిర్వహించుకునే సమయంలో భక్తుల సెల్‌ఫోన్లు చోరీకి గురవుతున్నాయి. గతేడాది నుంచే సెల్‌ఫోన్లు భద్రపరుచుకునేందుకు లాకర్లను ఏర్పాటు చేసి టెండర్ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. భక్తుల పాదరక్షకులు భద్రపరుచుకునేందుకు రూ.5 లక్షలు, లగేజీ బ్యాగ్‌లు భద్రపరుచుకునేందుకు రూ.5 లక్షలు టెండర్ దాఖలు చేసి సొంతం చేసుకున్నారు. సెల్‌ఫోన్ భద్రపరుచుకునేందుకు రూ.5, చెప్పులు, బ్యాగులు భద్రపరుచుకునేందుకు రూ.2 భక్తులు చెల్లించాలి. టెండర్లను ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు పర్యవేక్షించారు. శుక్రవారం అధికసంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. రూ.3,99,132 ఆదాయం లభించినట్టు ఈవో తెలిపారు.

'లోవ' అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక


మాస్టర్ ప్లాన్‌ను పరిశీలిస్తున్న దేవదాయ శాఖాధికారులు

తుని రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం లోవ దేవస్థానంలో భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికను దేవదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించారు. ఈ మేరకు పలువురు నిష్ణాతులైన ఇంజనీరింగ్ అధికారులతో మాస్టర్ ప్లాన్ రూపొందించగా వీటిపై శుక్రవారం ఇంజనీరింగ్ అధికారులు లోవ క్షేత్రంలో పర్యటించి వాటి అమలు రూపకల్పనకు సాధ్యసాధ్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.దుర్గేష్‌కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.ఉదయభాస్కర్, డిప్యూటీ స్తపతి శ్రీనివాసచార్యులు, ఈవో విశ్వనాథ్‌రాజు పాల్గొన్నారు.

సారె సమర్పణ

ఆషాడ మాసోత్సవాల్లో భాగంగా లోవ క్షేత్రంలో తలుపులమ్మ అమ్మవారికి శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి భక్తసమాజం ఆధ్వర్యంలో తుని పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారికి సారె సమర్పించేందుకు తరలివచ్చారు. ఆలయ పండితులు స్వాగతం పలకగా అమ్మవారికి నూతనవస్త్రాలతో పాటు పండ్లు, పుష్పాలు, పొంగళ్లు, పిండి వంటలు నైవేద్యంగా సమర్పించుకున్నారు. ఆలయ పండితులు వేద ఆశీర్వాదం గావించి మహాప్రసాదం భక్తులకు అందించారు.



తలుపులమ్మకు సారె సమర్పించేందుకు వచ్చిన భక్తులు

తాటిపాకలో మాజీ సీఎం రోశయ్య జయంతి

రాజోలు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతిని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం తాటిపాకలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కంచర్ల బాబి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రోశయ్య విగ్రహానికి ఆయనతో పాటు సంఘ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. 92 మంది పారిశుధ్య సిబ్బందికి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కంచర్ల బాబి మాట్లాడుతూ మాజీ సీఎం రోశయ్య జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ప్రతి ఆర్యవైశ్యుడు గర్వించాల్సిన విషయమని, ఇటువంటి మంచి నిర్ణయం తీసుకున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ఆర్యవైశ్యులందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ లక్డీకపూల్‌లో రోశయ్య కాంస్య విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏపీఐఐసీ మాజీ ఛైర్మన్ శ్రీఘాకోళపు శివరామసుబ్రహ్మణ్యం పిలుపు మేరకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. మంత్రి కందుల దుర్గేష్ నుంచి ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్న రాజోలు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కాసు శ్రీనివాస్‌కు దుశ్శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఉమ్మడి తూర్పు గోదావరి ఆర్యవైశ్య సంఘం వాణిజ్య విభాగం ఛైర్మన్ లక్కింశెట్టి బాబులు, నానాజీ, రత్నబాబు, నాగబాబు, పోశెట్టి బుజ్జి, సూరిబాబు, కొత్త శ్రీనివాసరావు, రాజానాగరత్నకుమార్ పాల్గొన్నారు.


తాటిపాకలో పారిశుధ్య సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేస్తున్న కంచర్ల బాబి

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

400 మంది ఉద్యోగుల బదిలీ

కార్పొరేషన్ (కాకినాడ), జూలై 4 (ఆంధ్రజ్యోతి): కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని 101 సచివాలయాల్లో ఐదేళ్ల సర్వీసు నిండిన 400 మంది ఉద్యోగులు బదిలీ అయ్యారు. వీరిలో డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు 79 మంది, వెల్ఫేర్ సెక్రటరీలు 80 మంది, అడ్మిన్ సెక్రటరీలు 54 మంది, శానిటేషన్ సెక్రటరీలు 65 మంది, ప్లానింగ్ సెక్రటరీలు 65 మంది, ఇమ్యూనిటీ సెక్రటరీలు 57 మంది వున్నారు.



పిఠాపురంలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు



కాకినాడలో అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కౌడా ప్లానింగ్ అధికారి సత్యనారాయణరాజు



పెద్దాపురంలో అల్లూరి చిత్రపటం వద్ద సీపీఎం నాయకుల నివాళి

ఘనంగా అల్లూరి జయంతి

సీతారామరాజు విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు

కలెక్టరేట్ (కాకినాడ), జూలై 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని జగన్నాథపురంలో గల అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చరిత్ర శాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 129వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ వి.అనంతలక్ష్మి మాట్లాడుతూ మన్యం ప్రజలను చైతన్యపర్చి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరుడు అల్లూరి అని కొనియాడారు. సీతారామరాజు చిత్రపటానికి ఆమెతో పాటు వైస్ ప్రిన్సిపల్ సువర్చల, ఐక్యూఏసీ కన్వీనర్ వసంతలక్ష్మి పూలమాలలువేసి నివాళులర్పించారు. చరిత్ర విభాగాధిపతి వై.సీతామహాలక్ష్మి,విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ (కాకినాడ) (ఆంధ్రజ్యోతి): నాగమల్లితోట కూడలి వద్ద గల అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహానికి కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ (కౌడా) ప్లానింగ్ ఆఫీసర్ సీహెచ్ సత్యనారాయణరాజు పూలమాల వేసి నివాళులర్పించారు.

పెద్దాపురం (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వరహాలయ్యపేటలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి సీపీఎం నేత సిరిపురపు శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనూరులో అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కుంచే అంజిబాబు అధ్యక్షతన అల్లూరి జయంతి నిర్వహించారు. కట్టమూరులో జరిగిన కార్యక్రమంలో మేడిది శ్రీనివాస్, మాదిరెడ్డి రామకృష్ణ, మాదిరెడ్డి బాబులు పాల్గొన్నారు.

పిఠాపురం (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్దు ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. పోలీస్ స్టేషన్ సెంటరు వద్ద గల అల్లూరి విగ్రహానికి ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జీజీహెచ్ (కాకినాడ) (ఆంధ్రజ్యోతి): సీఐటీయూ ఆధ్వర్యంలో జీజీహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సభ్యులు అల్లూరి చిత్రపటానికి నివాళులర్పించారు. పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, హెచ్ఐ ఎ.గోపాలకృష్ణ, సీఐటీయూ నాయకులు పలివెల వీరబాబు, మలకా వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు సీహెచ్ విజయకుమార్, రాయుడు రమేష్, శేషు, ఎస్.వాసు, తలుపులమ్మ, కృష్ణవేణి, మంగతాయారు, మంగ, సోమరాజు, బాబ్జీ నాయకర్ తదితరులు పాల్గొన్నారు.

కరప (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మిసత్తిబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో మట్టపర్తి అనుపమ, ఏవో బీఎల్ నరసింహం, సిబ్బంది కార్తీక్, రామలక్ష్మి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక హైస్కూల్ ఆవరణలోని అల్లూరి విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



కాకినాడ జీజీహెచ్‌లో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న శానిటేషన్ వర్కర్లు



కరప ఎంపీడీవో కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ శ్రీలక్ష్మి

రేపు జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలు

పిఠాపురం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల బాక్సింగ్ పోటీలు పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం జరుగుతాయని ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.లక్ష్మణరావు తెలిపారు. ఉదయం 7 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, 2011, 12 సంవత్సరాల్లో పుట్టిన వారే అర్హులన్నారు. ఆధార్‌కార్డు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలు, జిరాక్స్ ప్రతులు, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ తప్పనిసరిగా తీసుకురావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9989001162 నెంబరును సంప్రదించాలని సూచించారు.

'ఉద్యోగోన్నతులు వెంటనే కల్పించాలి'

కార్పొరేషన్ (కాకినాడ), జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో ఆరేళ్లుగా పెండింగులో వున్న ఉద్యోగోన్నతులు వెంటనే కల్పించాలని ఏపీటీడీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆర్.ఇందేశ్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ కాకినాడ డిపో గ్యారేజ్ వద్ద శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డిపో కార్యదర్శి డీవీ రావు అధ్యక్షతన సుమారు 100 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు ఇందేశ్, కార్యదర్శి డీవీ రావు మాట్లాడుతూ ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పదివేల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. గ్యారేజీ కార్యదర్శి వై.శ్రీనివాస్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి టీపీ కుమార్, డీఎస్ వాసు, కె.సుధాకర్, ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.



సైక్లింగ్ క్లబ్ ప్రారంభం

సర్పవరం జంక్షన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఎన్‌సీసీ కాకినాడ యూనిట్ ఆధ్వర్యంలో కాకినాడ బీచ్‌లో ఎన్‌సీసీ సైక్లింగ్ క్లబ్‌ని ఆంధ్ర, తెలంగాణ డైరెక్టరేట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమాండర్ నార్సింగ్ సైలాని ప్రారంభించారు. శుక్రవారం ఆయన ఎన్‌సీసీ కేడెట్లతో కలిసి సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. కమాండింగ్ ఆఫీసర్లు కల్నల్ బలిందర్ సింగ్‌తో పాటు నావల్, వింగ్ కమాండర్, ఎయిర్ స్క్వాడ్రన్ లెఫ్టినెంట్ పాల్గొన్నారు.



కనకదుర్గమ్మకు సారె సమర్పణ

పిఠాపురం రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం మండలం జములపల్లిలో కనకదుర్గమ్మకు మహిళా భక్తులు శుక్రవారం సారె సమర్పించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని సారెతో భక్తులు గ్రామోత్సవం నిర్వహించారు. ప్రదర్శనగా తరలివచ్చి అమ్మవారి ముందు సారె ఉంచి పూజలు జరిపారు. అమ్మవారిని గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



ఎంపీ కార్యాలయంలో ప్రజా దర్బార్

సామర్లకోట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొప్పవరంలో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. కార్యాలయ ఇన్చార్జి మేకా లక్ష్మణమూర్తి, టీడీపీ నేతలు దుర్గాప్రసాద్, బాబ్జీ, న్యూటన్‌ఆనంద్, తలాటం హరీష్, నెక్కంటి శ్రీనివాస్, నులుకుర్తి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు 18 అర్జీలు స్వీకరించారు. వాటిలో ఆరు అర్జీలను సత్వరం అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు.

ఇంటింటికీ టీడీపీ నేతలు

తాళ్లరేవు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలేకుర్రు తూర్పుపేటలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద పర్యటించారు. తాళ్లరేవు, కోరింగ, సీతారామపురం, జార్జిపేటల్లో జరిగిన కార్యక్రమాల్లో గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్లమూరి సతీష్, కార్యదర్శి శివరామకృష్ణ, టీడీపీ నేతలు జక్కల ప్రసాద్‌బాబు, సాదనాల ప్రసాద్, పూడా రాంబాబు, వనమాడి రాంబాబు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో అభివృద్ధిని వివరించారు.

విత్తనాల షాపులు తనిఖీ

గొల్లప్రోలు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని విత్తనాల షాపులను వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు పి.స్వాతి శుక్రవారం తనిఖీ చేశారు. వరి విత్తనాల శాంపిల్స్ తీసి పరీక్షల నిమిత్తం వరి పరిశోధనా కేంద్రానికి పంపారు. విత్తన విక్రయ డీలర్లు తప్పనిసరిగా మొలక శాతాన్ని పరీక్షించాలని, 80శాతం కంటే అధికంగా ఉంటేనే విక్రయించాలని ఆదేశించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకుని పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి కేవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.



కాకినాడలో రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రాజ్యసభ సభ్యుడు సతీష్‌బాబు, ఎమ్మెల్యే కొండబాబు



గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న యువకులు



గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న యువకులు

వంగవీటి రంగా జయంతి

కాకినాడ సిటీ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): నగరంలోని శారదాదేవి గుడి వద్ద గల వంగవీటి మోహనరంగా విగ్రహానికి రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాపు సద్భావనా సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

గొల్లప్రోలు రూరల్ (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా జయంతిని గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో శుక్రవారం నిర్వహించారు. రంగా యూత్ ఆధ్వర్యంలో ప్రదర్శన జరిపి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూత్ ప్రతినిధులు కుంపట్ల బాబినాయుడు, మాదేపల్లి కృష్ణ, సాదా వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లి ఊర చెరువు సెంటర్లో గవర కాంప్లెక్స్ వద్ద కాపు ఉద్యమ నాయకుడు రంగా విగ్రహాన్ని శుక్రవారం రంగా యూత్ ఆధ్వర్యంలో పునః ఆవిష్కరించారు. జనసేన వైద్య విభాగం ప్రతినిధి, సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్, రంగా యూత్ ప్రతినిధులు కొణమర్తి రాంబాబు, కొత్తపల్లి గ్రామ కాపు నాయకులు గవర నాగేశ్వరరావు, మాదిరెడ్డి దొరబాబు, బొజ్జా లోవరాజు, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, మత్సా అప్పాజీ, సానా శివ, నాగు, గణేశుల నాగేశ్వరరావు, అన్నవరం, మామిడి మల్లిబాబు పాల్గొన్నారు.

గొల్లప్రోలు (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలులో రంగా యూత్ సభ్యులు, జనసేన నాయకులు కేక్ కట్ చేశారు. పట్టణంలో ప్రదర్శన జరిపారు.

కాకినాడ సిటీ (ఆంధ్రజ్యోతి): నారా లోకేశ్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు ఆధ్వర్యంలో రంగా, అల్లూరి జయంతి వేడుకలు జరిపారు. పేదలకు 5 కేజీల రైస్ బ్యాగ్‌లు, చీరలు పంపిణీ చేసి అన్నదానం చేశారు. నాయకులు అడపా జగదీష్, బత్తుల సూర్యప్రసాద్, మండపాక నాగబాబు, డీఏ నాయుడు, గూడెం అప్పారావు, మండపాక వీర వెంకటరమణ, మాదేపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం (ఆంధ్రజ్యోతి): కట్టమూరులో రంగా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగా విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగా అభిమానులు పలువురు పాల్గొన్నారు.



రంగా జయంతి సందర్భంగా గొల్లప్రోలులో కేక్ కట్ చేస్తున్న యూత్ సభ్యులు, జనసేన నాయకులు



కాకినాడలో మహిళకు ఐదు కిలోల రైస్ బ్యాగ్ అందజేస్తున్న నారా లోకేశ్ యువజన ఫౌండేషన్ సభ్యులు



పెద్దాపురం మండలం కట్టమూరులో రంగా విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పిస్తున్న కాపు నేతలు

'అమ్మపేరుతో మొక్కలు నాటాలి'

కొత్తపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ భాగంగా విద్యార్థులు అమ్మపేరుతో మొక్కలు నాటాలని బీజేపీ నాయకుడు చిలుకూరి రామ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొండెవరం వీఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఆయన మొక్కలు నాటారు. విద్యార్థులకు 80 మొక్కలను పంపిణీ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వాసంశెట్టి శ్రీనివాసరావు, కొత్తపల్లి మండల శాఖ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి ప్రభాకరరావు, ముత్యాలరావు, సూర్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీ-4పై జూమ్ మీటింగ్

కార్పొరేషన్ (కాకినాడ), జూలై 4 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర పీ-4 విజన్ యాక్షన్ ప్లాన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు జూమ్ మీటింగ్ నిర్వహించారు. కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, అదనపు కమిషనరు సుధాకర్, అధికారులు పాల్గొన్నారు.

మూడో రోజుకు 'సుపరిపాలనలో తొలి అడుగు'

పెద్దాపురం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా మండలంలోని తాటిపర్తి, చంద్రమాంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప శుక్రవారం పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. తాటిపర్తికి చెందిన గోపు సూరి బాబుకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. నియోజకవర్గ పరిశీలకుడు బోళ్ల వెంకటరమణ, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు మొయిళ్ల కృష్ణ మూర్తి, కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి), కందుల విశ్వేశ్వరరావు, కంచుమర్తి కాటంరాజు, గుత్తుల సూర్యావతి తదితరులు పాల్గొన్నారు.

పెదపూడి (కరప) (ఆంధ్రజ్యోతి): పెదపూడిమండలం పుట్టకొండలో టీడీపీ అనపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లమిల్లి మనోజ్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో ప్రభుత్వం అమలుచేసిన పథకాలను వివరించి వారి అభిప్రాయాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి నాయకులు ఆర్.నాగు, జుత్తుక సూర్యకుమారి, నాగిరెడ్డి వీరాస్వామి, జుత్తుక కృష్ణ, పుట్టా గంగాధర్‌చౌదరి, కేతా శ్రీను, గుండు సత్యవతి, బాలు, పేకేటి మాధవ, వల్లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ సిటీ (ఆంధ్రజ్యోతి): టీడీపీ రాష్ట్ర ఆరోగ్య విభాగం సభ్యుడు, జీజీహెచ్ అభివృద్ధి కమిటీ మెంబర్ డాక్టర్ కొండమూరి సత్యనారాయణ 41వ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. టీడీపీ డివిజన్ ఇన్‌చార్జి జొన్నాడ వెంకటరమణ, బూత్ ఇన్‌చార్జిలు చందాని సూరిబాబు, జి.ఆంజనేయులు, వి.దుర్గాప్రసాద్, పి.సుబ్రహ్మణ్యం, పి.దుర్గాప్రసాద్, కె.వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని 44, 18 డివిజన్లలో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగుకు రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం హాజరయ్యారు. టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, డివిజన్ల నాయకులు బొల్లోజు ఉమామహేశ్వరరావు, బొడ్డు శివాజీ, కలిదిండి సురేష్, అంకం రామానాయుడు, పెమ్మాడి సూర్యనారాయణ, మచ్చ రాజు, బత్తిన శ్రీను, బ్రహ్మస్వామి, పళ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సర్పవరం జంక్షన్ (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, టీడీపీ రూరల్ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి పార్టీ శ్రేణులతో కలిసి పెనుమర్తిలో ఇంటింటా ప్రచారం చేశారు. పెంకే వీరబాబు, పలివెల త్రిమూర్తులు, బొజ్జ సాంబశివరావు, పలివెల గాయత్రి, భీమాబత్తుల సత్యనారాయణ, డి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌ల ఏర్పాటు

సమగ్ర శిక్షా జిల్లా అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి జోగిరెడ్డి

గొల్లప్రోలు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాల వినియోగంపై ప్రజలను అప్రమత్తం చేసే ప్రక్రియలో భాగంగా అన్ని పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు సమగ్ర శిక్షా కాకినాడ జిల్లా అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి జోగిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన గొల్లప్రోలులోని జిల్లా పరిషత్ బాలుర, బాలికోన్నత పాఠశాలలు, మండలంలోని కొడవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్, ఆధార్ లేని వారి వివరాలు, అపార్ కార్డ్ జనరేషన్ తదితర అంశాలపై సమీక్షించారు. పాఠ్యాంశాల బోధన అనంతరం లీప్ యాప్‌లో ఉన్న సమ్మరీ వీడియోలను విద్యార్థులు చూస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అకడమిక్ కేలండర్ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 10న జరిగే మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌కు సంబంధించి కమిటీల ఏర్పాటు, ఆహ్వానపత్రికల తయారీ అంశాలపై ఆరా తీశారు. గొల్లప్రోలు ఎంఈవో శివప్రసాద్, హెచ్ఎంలు రాజ్యలక్ష్మి, సూర్యప్రకాష్‌రెడ్డి, ఊటా స్వామి, సీఆర్ఎంటీలు ఆకుల రామకృష్ణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'గ్రామాల్లో మద్యం బెల్ట్‌షాపులు లేకుండా చూడాలి'

సర్పవరం జంక్షన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఎక్కడా మద్యం బెల్ట్ షాపులు లేకుండా ఎక్సైజ్, పోలీసు శాఖలు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశించారు. శుక్రవారం ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వర్షాకాలంలో పారిశుధ్య నిర్వహణ, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు. తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పలు శాఖలపై సమీక్షించి సూచనలు చేశారు. ఎంపీడీవో పసుపులేటి సతీష్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

'ప్రతి చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలి'

పెద్దాపురం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఏలేరు ప్రాజెక్టు పరిధిలోని ప్రతి చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఏలేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ బస్వా వీరబాబు ఆదేశించారు. ఇరిగేషన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఖరీఫ్ పంటకు శనివారం నుంచి నీటి విడుదలకు చర్యలు తీసుకుంటామన్నారు. గతేడాది ఏలేరుకు సంభవించిన వరదల కారణంగా ఏలేరు పరివాహక ప్రాంతంలో పడిన గండ్లను పూడ్చడానికి, ఖరీఫ్ సాగుకు ఇబ్బందిలేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. నీటి తీరువా పన్ను రైతులు సక్రమంగా చెల్లించేలా చూడాలన్నారు. ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆదివిష్ణు, డిస్ట్రిబ్యూటరీ కమిటీల ఛైర్మన్లు రాజశేఖర్, సోము సత్యనారాయణ, నీలం శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ పారదర్శకంగా చేపట్టాలి

ఉపాధి హామీ పథకం స్టేట్ రిసోర్స్‌పర్సన్ సత్యనారాయణ

కరప, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులకు సంబంధించి 18వ విడత సామాజిక తనిఖీని పారదర్శకంగా చేపట్టాలని స్టేట్ రిసోర్స్‌పర్సన్ సీహెచ్ సత్యనారాయణ సూచించారు. కరప చంద్రన్న సమావేశ మందిరంలో అధికారులు, డీఆర్పీలతో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో గత ఏప్రిల్ 1 నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకు ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్, సమగ్ర శిక్షలకు సంబంధించి రూ.13,27,59,484 విలువైన 1,222 పనులు జరిగాయన్నారు. వీటితో పాటు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లపై గ్రామాల వారీగా తనిఖీలు చేపడతామన్నారు. సిబ్బంది నిర్దేశిత తేదీల్లో క్షేత్రస్థాయిలో విచారించి నివేదికలు రూపొందించాలన్నారు. ఎంపీడీవో మట్టపర్తి అనుపమ, ఏపీవో వై.హేమమాధవి, డిప్యూటీ ఎంపీడీవో సలాది శ్రీనివాసరావు, కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

'మెడికోలపై దాడి దుర్మార్గం'

ప్రత్తిపాడు, జూలై 4(ఆంధ్రజ్యోతి): విజయవాడలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న మెడికోలపై పోలీసుల దాడి అప్రజాస్వామికమని ఐలాజ్ రాష్ట్ర కార్యదర్శి బి.శివనారాయణ ఖండించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పర్మినెంట్ రిజిస్ట్రేషన్ల కోసం నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులపై దారుణంగా దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

రంపచోడవరం

విప్లవ వీరుడు అల్లూరి జయంతి



రంపచోడవరంలో అల్లూరి చిత్రపటానికి నివాళులర్పించిన పీవో సింహాచలం

రంపచోడవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీవో మాట్లాడుతూ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ పాలనపై పోరాటం చేశారన్నారు. అల్లూరి సీతారామరాజును ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఏపీవో(జీ) డీఎన్వీ రమణ, డీఈవో వై.మలేశ్వరరావు, పీహెచ్‌వో దేవదానం, ఏటీడబ్ల్యువోలు కృష్ణమోహన్, జల్లి శంభుడు, ఎంపీవోలు నారాయణ, తాతబ్బాయి, అధికారులు పాల్గొన్నారు.



అడ్డతీగలలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సీఐ నరసింహమూర్తి

అడ్డతీగల:విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని అడ్డతీగల పాత పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉన్న అల్లూరి విగ్రహంవద్ద రాష్ట్ర అల్లూరి సీతారామరాజుయువజన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి దంగేటి సత్తిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక సీఐ నరసింహమూర్తి అల్లూరి విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఎస్ఐ వినోద్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మోతుగూడెం: మోతుగూడెంలో అల్లూరి సీతారామరాజు జయంతిని ఏపీ జెన్కో లోయర్ సీలేరు చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ కేవీ రాజారావు, సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ చిన్న కామేశ్వరరావు మాట్లాడుతూ ఆ మహనీయుడు త్యాగాలు స్మరించుకొని ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ మేనేజర్ భీమవరపు బాలకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరప్రసాద్, సీనియర్ ఎకౌంట్ ఆఫీసర్ ప్రసాద్, డీఈటీ వరప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే శిరీషాదేవి



రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

రంపచోడవరం, జూలై 4(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. శుక్రవారం బి.వెలమలకోట సచివాలయంలో ఖరీఫ్ రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను ఆదుకునే విషయంలో కూటమి ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.జయంతి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మఠం విజయభాస్కర్, మండలాధ్యక్షుడు కారం సురేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంతమోహన్, అడబాల బాపిరాజు, సర్పంచ్ వంతల అచ్చియమ్మ, శేషాయమ్మ, మందేశ్వరరావు, వై.నిరంజనీదేవి, ప్రసాద్, పి.సురేష్, పి.బాబి, బీజేపీ నాయకుడు బుల్లికొండలుదొర పాల్గొన్నారు.

అడ్డతీగలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

అడ్డతీగల, జూలై 4(ఆంధ్రజ్యోతి): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అడ్డతీగల మండలంలో పర్యటించారు. మండలంలోని బీముడుపాకలు, పాపంపేట, చేను పాకల, గొండోలు, రాజుపాలెం, వీరభద్రపురం, కోనలోవ, గౌరయ్యపేట, కొట్టంపాలెం గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ప్రజా పథకాలను వివరించారు. కార్యక్రమంలో మఠం విజయ భాస్కర్, జీసీసీ డైరెక్టర్ గొర్లె సునీత, జర్తా వెంకటరమణారెడ్డి, చింతూరు పార్టీ నాయకులు జామాల్ ఖాన్, పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డి రాబాబు, వంకా సతీష్, బాలయోగి, బూర్లె హరిబాబు తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శిరీషాదేవిని కలిసిన నిర్వాసితులు

వీఆర్‌పురం, జూలై 4(ఆంధ్రజ్యోతి) మండల టీడీపీ నాయకులు, పోలవరం నిర్వాసితులు శుక్రవారం ఎమ్మెల్యే శిరీషాదేవిని రంపచోడవరంలో కలిశారు. ఈసదర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆఖరి గ్రామసభ జరిగిన తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికీ ఆర్అండ్ఆర్ వర్తింప చేయాలని, ఇల్లు కట్టుకునే ప్రతి నిర్వాసిత కుటుంబానికి 6.5 లక్షలు ఇవ్వాలని, వీఆర్‌పురం బీసీ కాలనీని, రేఖపల్లి ఎస్సీ కాలనీ, రామవరం గ్రామాలను ముంపు జాబితాలో చేర్చాలన్నారు. రేఖపల్లి గ్రామంలోని నోటిఫికేషన్ ఇచ్చిన వ్యవసాయ భూములకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ముంపునకు గురవుతున్న గిరిజనేతరులకు నూజివీడు, మైలవరం, తిరువూరు ప్రాంతాలలో పునరావాసం కల్పించాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించిందన్నారు. అనంతరం ఆమెకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, నిర్వాసిత గిరిజనేతరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: పీవో

రంపచోడవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ గ్రామాల ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం అన్నారు. శుక్రవారం ఆయన పెదగెద్దాడ పీహెచ్‌సీని పరిశీలించారు. ఈసందర్భంగా పీవో మాట్లాడుతూ వైద్యాధికారులు పనివేళల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. పీహెచ్‌సీలలో మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం ఆనెంపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి ట్యాంక్‌ను ఏర్పాటుచేయాలని గ్రామస్థులు పీవోను కోరారు. పీవో వెంట ఏడీఎంహెచ్‌వో జి.శిరీష ఉన్నారు.

గిరిజనులు కొండవాగులు దాటే ప్రయత్నాలు చేయొద్దు

రంపచోడవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు వాగులు దాటే ప్రయత్నాలు చేయొద్దని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం అన్నారు. వర్షాల కారణంగా కొండ వాగులు పొంగి ప్రవహించే ప్రమాదం ఉందని గిరిజన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాల కారణంగా అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు.

'పాపారావును కోర్టులో హాజరుపరచాలి'

రంపచోడవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): సీపీఐ(ఎంఎల్)న్యూడెమొక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు పాపారావు అలియాస్ సాంబశివరావును అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని ఆయనను తక్షణమే కోర్టులో హాజరుపర్చాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమొక్రసీ కేంద్ర కమిటీ సభ్యురాలు పి.టాన్యా ప్రకటనలో డిమాండ్ చేశారు. పాపారావుకు పోలీసుల నుంచి ప్రాణహాని ఉందని, ఇప్పటి వరకు ఆయన అరెస్టును పోలీసులు ప్రకటించకపోవడం దారుణమన్నారు.

బోసిపోయిన కూనవరం



తాడ్వాయిలో కూనవరం టేకుల బోరు నిర్వాసితులకు ఇంటి స్థలాలు చూపిస్తున్న కూనవరం తహసీల్దార్ బృందం

కూనవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి):పోలవరం ముంపు గ్రామం అయిన కూనవరం నిర్వాసితులకు ఏలూరు జిల్లా తాడ్వాయిలో ఇంటి స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఆ ఇంటి స్థలాలను పరిశీలించుకోవాల్సిందిగా కూనవరం టేకుల బోరు గ్రామానికి చెందిన నిర్వాసితులను మూడు బస్సులలో అధికారులు తీసుకువెళ్లారు. ఇంటి స్థలాలపై తమ అభిప్రాయాన్ని తెలపాలని నిర్వాసితులను కోరారు. ఈ రెండు గ్రామాల ప్రజలు ఒక్కసారిగా ఇంటి స్థలాల పరిశీలనకు వెళ్లడంతో ఊరు ఒక్కసారిగా బోసిపోయింది. నిత్యం రద్దీగా ఉండే పలు సెంటర్లు జనాలు లేక వెలవెలబోయాయి.

జగ్గంపేట

అల్లూరికి ఘన నివాళి



ప్రత్తిపాడులో అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

ప్రత్తిపాడు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు సెంటర్‌లోని అల్లూరి విగ్రహానికి పీసీసీ సభ్యుడు ధర్నాల కోట శ్రీను పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఐటీయూ మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధర్మవరంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ పుణ్యమంతుల కామరాజు అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఐలాజ్ కార్యాలయం వద్ద లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ కార్యదర్శి బుడతా శివ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు రేచుకట్ల సింహాచలం అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఏలేశ్వరం: అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా సీపీఎం మండల నాయకులు పాకలపాటి సోమరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని వైఆర్సీవద్ద, భద్రవరంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గండి వెంకట్రావు, బత్తుల వీర్రాజు, సత్యనారాయణ, గుగ్గిరాల రాంబాబు, బాలత్రిపుర సుందరి, గుర్రయ్యమ్మ, ద్వారపురెడ్డి పెద్దకాపు పాల్గొన్నారు.

కిర్లంపూడి: బూరుగుపూడిలో ఏపీ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘ జిల్లా కార్యదర్శి బి.రమేష్, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి కె.సతీష్, ఏఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కుంచె అంజిబాబు, డాన్ శ్రీను, కర్నాకుల సూరిబాబు, తోట వెంకన్న, కర్రీ కుట్టయ్య పాల్గొన్నారు. బూరుగుపూడిలో అల్లూరి విగ్రహానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పూల మాలల వేసి నివాళులు అర్పించారు.

శంఖవరం: శంఖవరంలో అల్లూరి విగ్రహానికి పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లూరి స్ఫూర్తితో పోరాటాలు చేస్తామని, భారీ లారీలు సృష్టిస్తున్న విధ్వంసానికి నిరసనగా పోరాటాలు ఉధృతం చేస్తామని జనసేన నేత మేకల కృష్ణ తెలిపారు.

జగ్గంపేట: మల్లిపాకలోని అల్లూరి విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నేత కర్నాకుల రామలింగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జాన్ సెబాస్టియన్ రాజు, గ్రామస్తులున్నారు.

రౌతులపూడి: గుమ్మరేగులలో అఖిల భారత ఆదివాసీల ఉద్యోగులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంటిమళ్ల సత్తిబాబు ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని నిర్వహించారు. సీపీఎం రైతుల కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వరహాలు, లవుడు లోవరాజు, బచ్చల రమణ పాల్గొన్నారు.

కోటనందూరు: మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి ఎంపీడీవో పి.వెంకటనాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధి హామీ, వెలుగు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తుని రూరల్: తుని గొల్లప్రోలావు సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్‌బాబు, క్షత్రియ సామాజిక వర్గ నాయకులు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేశారు.



శంఖవరంలో అల్లూరి విగ్రహానికి నివాళి, కిర్లంపూడి: అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం, కోటనందూరులో అల్లూరికి నివాళులర్పిస్తున్న ఎంపీడీవో

యనమలతో టీడీపీ నేతల భేటీ



యనమలతో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

తుని రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సీనియర్ నేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడితో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, టీడీపీ నేత తోట నవీన్ శుక్రవారం తేటగుంట క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాజకీయ పరిస్థితులపై చర్చించారు. నియోజకవర్గ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరుగుతున్న తీరును నేతలు యనమలకు వివరించారు.

'యువత స్వశక్తితో ముందుకు సాగాలి'

తుని రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): యువత స్వశక్తితో ముందుకు సాగాలని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు తెలిపారు. తేటగుంటలో పలువురు యువకులు స్వయం ఉపాధికి కొనుగోలు చేసిన పలు వాహనాలను మాజీ మంత్రి యనమల రామకృష్ణుడుతో కలిసి ఆయన ప్రారంభించారు. స్వశక్తితో ముందుకు సాగాలన్న యువతులకు ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా రాయితీ రుణాలు అందజేసి వారికి చేదోడుగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు చింతమనీడి అబ్బాయి, గాడి రాజబాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంకంరెడ్డి రమేష్, తమరాన సత్యనారాయ, చామంతి సత్తిబాబు, చామంతి చిన్న పాల్గొన్నారు.

నేడు జాబ్‌మేళా

జగ్గంపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో శనివారం జాబ్‌మేళా నిర్వహించనున్నారు. మెగా జాబ్‌మేళా ప్రచార రథం శుక్రవారం గోకవరం మండలం తంటికొండ గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా టీడీపీ గోకవరం మండల నాయకుడు దాసరి సీతారామకృష్ణ మాట్లాడుతూ శనివారం గోకవరం రోడ్డులోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో నెహ్రూ ఫౌండేషన్, కాకినాడ వికాసా సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను జగ్గంపేట, గండేపల్లి, గోకవరం, కిర్లంపూడి మండలాల్లో నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 33 కంపెనీల్లో 1350మందికి ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగతాయన్నారు. కార్యక్రమంలో బదిరెడ్డి బాబి, నాగం వెంకటపతి, బదిరెడ్డి రవి, చింతల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గండేపల్లి, జూలై 4(ఆంధ్రజ్యోతి): మండలంలో బొర్రపాలెం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న మల్లేపల్లి గ్రామానికి శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఈఈడీ వీరభద్రరావు గండేపల్లి ఏఈ కిరణ్ కిషోర్ తెలిపారు. గండేపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గండేపల్లి సింగరంపాలెం రామయంపాలెం ఎన్నిరాజపురం గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

అధ్వాన రహదారి మెరుగుకు చర్యలు

తొండంగి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పీఈ చిన్నయ్యపాలెంలో అధ్వానంగా ఉన్న రహదారి మెరుగుకు ఎంపీడీవో రాజేశ్వరావు తక్షణ చర్యలు చేపట్టారు. శుక్రవారం ఆయన గ్రామ సచివాలయాలన్ని సందర్శించి ఉద్యోగుల హాజరు పరిశీలించారు. అక్కడకు వచ్చిన ప్రజలను ప్రధాన సమస్యలు అడగగా ఉన్నత పాఠశాలకు, ఆర్బీకేకే వెళ్లే రహదారి అధ్వానంగా ఉందని వివరించారు. దీంతో ఆయన ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. పంచాయితీరాజ్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీర్లను పిలిపించి అంచనాలు రూపొందించి అందించవలసినదిగా ఆదేశించారు. సమస్య తీవ్రత దృష్ట్యా కలెక్టర్ అనుమతికి నివేదిస్తామన్నారు. అంతకు ముందు ఆయన తొండంగిలో ఉన్న కుట్టు శిక్షణా కేంద్రాన్ని పరిశీలించి శిక్షకులతో మాట్లాడారు.

ముద్రగడ క్రాంతి పర్యటన

ప్రత్తిపాడు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో జనసేన నాయకురాలు ముద్రగడ క్రాంతి పర్యటన చేశారు. ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచిలో బీజేపీ నాయకుడు గున్నాబత్తుల రాజబాబు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. సిరిపురంలో ఇంటి వద్ద కోలుకుంటున్న దొడ్డి శ్రీనును పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. పెరుమాలి, ఏలేశ్వరంలో ఆమె పర్యటించారు. యర్రవరం అంజనేయ స్వామిభారీ విగ్రహం వద్ద కొబ్బరికాయ కొట్టి ఆలయంలో పూజలు చేశారు. పెరుమాళిలో నేరేళ్ళమ్మ తల్లిని దర్శించుకుని పూజలు చేశారు. ఆమె వెంట జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి నల్లాల రామకృష్ణ, పెదశంకర్లపూడి గ్రామ సర్పంచ్ తనయుడు సూర్నీడి సురేష్ ఉన్నారు.

'నిరుపేదల ఆశాజ్యోతి వంగవీటి రంగా'



గండేపల్లి: మల్లేపల్లిలో వంగవీటి రంగా విగ్రహావిష్కరణలో పాల్గొన్న రాధా, నవీన్

గండేపల్లి, జూలై 4(ఆంధ్రజ్యోతి): మూడున్నర శతాబ్దాల నుంచి రంగాను, మా కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తున్నారని మీ ఆదరాభిమానాలు మరువలేనివని వంగవీటి రాధా అన్నారు. మల్లేపల్లి నీలికుండీలపేటలో శుక్రవారం కాలనీ యూత్ ఆధ్వర్యంలో రంగా 78వ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా వంగవీటి రంగా తనయుడు రాధా, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ హాజరయ్యారు. నవీన్ మాట్లాడుతూ నిరుపేదల ఆశాజ్యోతి వంగవీటి రంగా అన్నారు. పేదల కోసం ఎన్నో పోరాటాలు చేసి గుండెల్లో నిలిచారన్నారు. ప్రతీ ఒక్కరూ రంగా ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జక్కంపూడి గణేష్, నీలికుండీలపేట యువత తదితరులు ఉన్నారు.

ఏలేశ్వరం: పట్టణంలో వైఆర్సీవద్ద రంగా యూత్ సభ్యులు వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కాపు రాక్స్ అధ్యక్షుడు బాదం ఆనంద్, కటకం కిరీటి, అడపా శేషగిరిరావు, రెడ్డి లోవరాజు, పెచ్చేటి కృష్ణ, బొప్పన శివ, భద్రం పాల్గొన్నారు.

తునిరూరల్: రంగా జయంతి పురస్కరించుకుని ఏపీ కాపు నాడు రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి సూరపు రెడ్డి శ్రీనివాసరావు తుని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి రంగా విగ్రహాలకు పూలమాలలు వేశారు. కరెళ్ళ గణపతిరావు, దడ్డెం రామకృష్ణ, గొర్లెళ్ళ నానాజీ, అద్దేపల్లి బాలాజీ, రాచపోతుల అశోక్, నరాలశెట్టి సత్యనారాయణ, వాసంశెట్టిఆనంద్ ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమం కళ్లుగా పాలన: నెహ్రూ



తాళ్లూరులో ప్రభుత్వం పథకాలను గ్రామస్తులకు వివరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గండేపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు పోతుల మోహనరావు, యువ నాయకుడు జాస్తి వసంత్ ఆధ్వర్యంలో తాళ్లూరులో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. గ్రామంలో పర్యటించి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను గ్రామస్తులకు వివరించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, సర్పంచ్ శిలామంతుల వీరాబాబు పాల్గొన్నారు.

'నాణ్యమైన భోజనం అందించాలి'

జగ్గంపేట, జూలై 4(ఆంధ్రజ్యోతి): ప్రతి రోజూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి, జగ్గంపేట కోఆర్డినేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి అన్నారు. ఇర్రిపాకలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. అనంతరం పిల్లలకు భోజనం స్వయంగా వడ్డించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ఎమ్మెల్యే సత్యప్రభ



పెదశంకర్లపూడి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రత్తిపాడు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచుకుని విద్యార్థులు లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా కోరారు. మండలంలోని పెద్దశంకర్లపూడి పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యాసంస్థను నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థ అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు వరుపుల రామకృష్ణ, కర్రి ధర్మరాజు, నాగేశ్వరరావు, కంద వీరాస్వామి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు ఉన్నారు.

ప్రజల్లో విశేష స్పందన

ఏలేశ్వరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఏడాది సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగుకు విశేష స్పందన లభిస్తోందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. శుక్రవారం పట్టణంలో 4వ వార్డులో ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించారు. టీడీపీ పట్టణాధ్యక్షులు మూది నారాయణస్వామి, కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, అలమండ చలమయ్య, యండగుండి నాగబాబు, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, టీడీపీ నాయకులు జొన్నాడ వీరబాబు, వాగు రాజేష్, కోట్ల కృష్ణ, జ్యోతుల పెదబాబు పాల్గొన్నారు.

రోశయ్య జయంతి

జగ్గంపేట, జూలై 4(ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జయంతిని జగ్గంపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) పూలమాలలు వేసి అంజలి ఘటించారు. పద్మ ఇండస్ట్రీస్ అధినేత కంచకర్ల శ్రీని వాస్, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, వి.నాగ సత్య, కంచర్ల బాబు, నమశివాయి, వీర్రాజు గుప్తాం, పొట్టి రాజేష్, తాతబాబు ఉన్నారు.

మైనింగ్ లారీలు విధ్వంసం

శంఖవరం, జూలై 4(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మైనింగ్ లారీలు విధ్వంసం సృష్టిస్తున్నాయి. అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదు. నిబంధనలకు విరుద్ధంగా లోడుతో లారీలు వేగంగా దూసుకువస్తున్నాయి. రోజుకు పదుల సంఖ్యలో ప్రమాదాలకు గురిచేస్తున్నాయి. దీంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. అయినా అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి. అధికారులు సమన్వయంతో క్వారీ లారీల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, లేకుంటే ఉద్యమం తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీహోమం



హోమ పూర్ణాహుతి గావిస్తున్న పండితులు

అన్నవరం, జూలై 4(ఆంధ్రజ్యోతి): రత్నగిరి క్షేత్రరక్షకి వనదుర్గ ఆలయంలో శుక్రవారం చండీహోమం ఘనంగా జరిగింది. ఉదయం 9గంటలకు పండితులు గణపతిపూజతో కార్యక్రమం ప్రారంభించారు. అమ్మవారికి చండీ, సప్తసతి పారాయణలు, మూలమంత్రజపాలు పఠించారు. 11గంటలకు పవిత్ర హోమగుండంలో సుగంధ ద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు. చతుర్వేద పండితుల వేదాశీర్వచనాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈవో వీర్ల సుబ్బారావు పాల్గొన్నారు.

శాకంబరిగా దుర్గాదేవి



ఏలేశ్వరంలో శాకంబరిగా దర్శనమిస్తున్న దుర్గాదేవి

ఏలేశ్వరం, జూలై 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలో దుర్గాదేవి అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో సుందరంగా అలంకరించారు. శుక్రవారం పవిత్ర ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని వారాహి నవరాత్రుల సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నేతృత్వంలో ఆర్టీసీ కాంప్లెక్స్‌లో శ్రీదుర్గాదేవి అమ్మవారిని ఆకు కూరలు, పండ్లు, కూరగాయలతో సుందరంగా తీర్చిదిద్దారు. చీరలు, గాజులు, పసుపు, కుంకుమ, 58 రకాల స్వీట్లు, పండ్లు సారె అమ్మవారికి సమర్పించారు. పాటోలు దేవి, కటకం కిరీటి, ఇందిర, అలమండ దుర్గా వెంకట ప్రసాద్, గురవయ్య పాల్గొన్నారు.

చెత్త సేకరణ పరిశీలన

గండేపల్లి, జూలై 4(ఆంధ్రజ్యోతి): గండేపల్లి మండలం సూరంపాలెం, యల్లమిల్లి గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న డోర్ టు డోర్ తడి, పొడి చెత్త సేకరణను ఎంపీడీవో చంద్రరావు శుక్రవారం పరిశీలించారు కె.నాయకంపల్లి, పి.నాయకంపల్లిలో ట్యాంక్ పరిశీలించి ఫ్రైడే-డ్రైడేలో భాగంగా గ్రామస్తులకు సూచనలు చేశారు. డిప్యూటీ ఎంపీడీవో ఐవీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

క్విజ్ పోటీల్లో హెచ్ఎంకి చేంజ్ మేకర్ అవార్డు

అన్నవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం నిర్వహించే మై గవర్నమెంట్ ఆన్‌లైన్ క్విజ్‌పోటీల్లో అన్నవరం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీఎస్ఎస్ఏ జగదీష్ చేంజ్ మేకర్ అవార్డు సొంతం చేసుకున్నారు. కేంద్రంలో నిర్వహించే 470 క్విజ్‌పోటీల్లో లక్ష పాయింట్లు సాధించడంతో ఈ అవార్డు లభించిందన్నారు. ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి ఆయనకు శుక్రవారం ఈ అవార్డు అందజేశారు.

సుంకవిల్లికి సన్మానం

గండేపల్లి, జూలై 4(ఆంధ్రజ్యోతి): యల్లమిల్లి టీడీపీ గ్రామ అధ్యక్షుడిగా సీనియర్ నేత సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ శుక్రవారం ఎంపికయ్యారు. గ్రామ నాయకులు, అభిమానులు సత్యనారాయణకు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.